


DD9 వార్త
తెలుగు దినపత్రిక

కరీంనగర్‌లో కన్నీటి దృశ్యం.. పండ్లు అమ్మే బండే..

# కొడుకు పాడెగా మారింది!



03

సంపుటి : 02 సంచిక : 275 హైదరాబాద్, మే, మంగళవారం 05, 2026 పేజీలు : 06 వెల : 3.00

# కరీంనగర్ చరిత్రకే మాయని మచ్చ

## PMJ జ్యువెలరీ చోరీ ఘటనపై ప్రభుత్వం పై కేటీఆర్ ధ్వజం

- కరీంనగర్‌లో PMJ జ్యువెలర్స్‌పై దుండగుల దాడి
- ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశం
- గాయపడిన వారిని ఆస్పత్రిలో కలిసిన కేటీఆర్
- బాధితులకు ధైర్యం చెప్పిన మాజీ మంత్రి
- ఇది దుర్మార్గమైన, దురదృష్టకర ఘటన అని వ్యాఖ్య
- ప్రభుత్వం బాధ్యత తప్పించుకునే ప్రయత్నం చేస్తోందని ఆరోపణ



**హైదరాబాద్, (డిడి9 వార్త):**

తెలంగాణ ప్రభుత్వం శాంతి భద్రతల విషయంలో పూర్తిగా విఫలం అయ్యిందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. కరీంనగర్ లో సోమవారం PMJ జ్యువెలర్స్‌ను పరిశీలించిన ఆయన అనంతరం దుండగులు జరిపిన దాడిలో గాయపడిన బాధితులను ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో మాజీ మంత్రి ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎమ్మెల్యే కేటీఆర్ మాట్లాడారు. కరీంనగర్ లో జరిగింది దుర్మార్గమైన ఘటన అని ఈ ఘటన దురదృష్టకరమని ప్రభుత్వం తప్పించుకునే ప్రయత్నం చేస్తోందని అన్నారు. ఈ ఘటనతో కరీంనగర్ ప్రజానీకం ఉలిక్కి పడిందని సంఘటన జరిగి 32 గంటలు అవుతున్న ఇప్పటికీ ఒక్కరిని కూడా అరెస్ట్ చేయలేదు అని అన్నారు.

కరీంనగర్ చరిత్రలో ఇంతటి దుర్ఘటన ఎప్పుడు జరగలేదని పట్టపగలే చొరబడి.. షాపును హైజాక్

..మిగతా 2లో

# విభజన రాజకీయాలకు చెంపపెట్టు



- దక్షిణాది, ఉత్తరాది అన్న తేడా లేదు
- అన్ని రాష్ట్రాల్లోనూ డబుల్ ఇంజిన్ సర్కారు ఖాయం
- స్టాలిన్ ఓటమిని ఉదాహరణగా ప్రస్తావన
- రేవంత్‌రెడ్డి రాజకీయ ధోరణిపై విమర్శలు
- మోదీ నాయకత్వంపై విశ్వాసం వ్యక్తం
- దేశవ్యాప్తంగా డబుల్ ఇంజిన్ ప్రభుత్వాల లక్ష్యం
- కరీంనగర్ కాల్పుల బాధితులకు పరామర్శ
- బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పిన కేంద్ర మంత్రి
- ఘటనను రాజకీయ కోణంలో చూడొద్దని సూచన
- యాజమాన్యంతో మాట్లాడి అండగా ఉండాలని విజ్ఞప్తి
- చట్టవ్యవస్థపై ప్రభుత్వం దృష్టి సారించాలని డిమాండ్
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

**హైదరాబాద్, (డిడి9 వార్త):**

కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ తెలంగాణ రాజకీయాలపై మరోసారి ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఉత్తరాది, దక్షిణాది అంటూ విభజన రాజకీయాలు చేసేందుకు ప్రయత్నిస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తమిళనాడు సీఎం ఎం.కె. స్టాలిన్ లకు ఇటీవల జరిగిన

..మిగతా 2లో

# కేరళలో యూడీఎఫ్ విజయం వెనుక రేవంత్ వ్యూహం

- కేరళ అసెంబ్లీ ఫలితాల్లో యూడీఎఫ్ ఘన విజయం
- ఎల్‌డీఎఫ్‌కు ఎదురుదెబ్బ.. రాజకీయ సమీకరణాల్లో మార్పు
- రేవంత్ రెడ్డి ప్రచారం కీలకమైందని కాంగ్రెస్ నేతల వ్యాఖ్య
- సీఎం పినరయి విజయన్‌పై నేరుగా దాడి చేసిన రేవంత్
- అభివృద్ధి అంశాలను ఎజెండాగా మలిచిన ప్రచారం
- తెలంగాణ మోడల్‌ను కేరళ ప్రజలకు పరిచయం చేసిన రేవంత్
- లేఖలు, ప్రసంగాలతో విజయన్‌ను నిలదీసిన కాంగ్రెస్ నేత
- ఒక్క డైలాగ్‌తో ఎన్నికల దిశ మార్చారన్న బల్మూరి వెంకట్ వ్యాఖ్య
- రేవంత్ ప్రచారంతో అభ్యర్థులకు ఊపు వచ్చిందన్న విశ్లేషణ
- జాతీయ స్థాయిలో రేవంత్ ఇమేజ్ మరింత బలపడిన సంకేతాలు



**హైదరాబాద్, (డిడి9 వార్త):**

కేరళ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు రాష్ట్ర రాజకీయాల్లో కీలక మలుపు తిరిగినట్లు స్పష్టమవుతున్నాయి. యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ ఆధ్వర్యంలో పోటీ చేసిన కాంగ్రెస్ కూటమి స్పష్టమైన విజయాన్ని నమోదు చేసింది. ఇప్పటి వరకు అధికారంలో ఉన్న ఎల్‌డీఎఫ్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఈ విజయానికి పలు అంశాలు కారణమయ్యాయని విశ్లేషణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ నేతలు చేస్తున్న ఒక కీలక వ్యాఖ్య రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా

..మిగతా 2లో

# తిరుపతిలో ఘోర రోడ్డు ప్రమాదం..

- అంబులెన్స్ ఢీకొని నలుగురు మృతి
- ఓరందూరు సమీప హైవేపై విషాదం
- ఆగి ఉన్న లారీని వెనుక నుంచి ఢీకొన్న అంబులెన్స్
- ఘటనాస్థలంలోనే నలుగురి ప్రాణాలు కోల్పోవడం
- ఇద్దరికి తీవ్ర గాయాలు.. ఆస్పత్రికి తరలింపు
- కోల్‌కతా నుంచి బెంగళూరుకు రోగి తరలింపు సమయంలో ప్రమాదం
- అంబులెన్స్‌లో డ్రైవర్‌తో కలిపి ఆరుగురు ప్రయాణం



03

# బెంగాల్‌లో బీజేపీ జయఖేతనం

- కూలిన టీఎంసీ కంచుకోట
- 15 ఏళ్ల ఆధిపత్యానికి తెరదించిన కమలనాథులు
- దీదీకి అంచనాలకు మించిన గట్టి ఎదురుదెబ్బ
- 2021లో ఎదురైన పరాజయాల నుంచి పాఠాలు నేర్చుకున్న బీజేపీ
- బూత్ స్థాయి మేనేజ్‌మెంట్‌తో ఎన్నికల సమీకరణ మార్పు
- మహిళలు, యువత, రైతులపై దృష్టి సారించిన మేనిఫెస్టో
- ఉత్తర బెంగాల్‌లో బీజేపీ పట్టు కీలకం
- భద్రత, చొరబాట్ల అంశాలను ఎజెండాగా మలిచిన కమలనాథులు
- స్థానిక నేతలకు ప్రాధాన్యం..
- కేంద్ర నేతల సమన్వయం ఫలితం




**పశ్చిమ బెంగాల్ , (డిడి9 వార్త):**

పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో కీలక మలుపు తిరిగింది. దాదాపు 15 ఏళ్లుగా ఎలాంటి సవాళ్లు ఎదుర్కోకుండా అధికారంలో కొనసాగిన మమతా బెనర్జీ నాయకత్వంలోని టీఎంసీకి ఈసారి గట్టి దెబ్బ తగిలింది. ఎన్నో ఎన్నికల్లో అడ్డుకట్ట వేయలేకపోయిన భారతీయ జనతా పార్టీ ఈసారి మాత్రం వ్యూహాత్మకంగా ముందుకు

..మిగతా 2లో

# తమిళ రాజకీయాల్లో సంచలనం

- టీవీకే అనూహ్య విజయం .. దారుణంగా పతనమైన డీఎంకే
- 100కు పైగా స్థానాల్లో టీవీకే ముందంజ.. కొత్త రాజకీయ అధ్యాయం
- తమిళనాడులో శక్తిసామ్యాన్ని మార్చేసిన ఎన్నికల ఫలితాలు
- మూడో స్థానానికి పడిపోయిన డీఎంకే.. ఊహించని పరిణామం
- వారసత్వ రాజకీయాలపై ప్రజల్లో పెరిగిన అసంతృప్తి
- ఉదయనిధి స్టాలిన్ వ్యాఖ్యలపై తీవ్ర వ్యతిరేకత
- సనాతన ధర్మంపై వ్యాఖ్యలు ఎన్నికల్లో కీలక అంశం
- తిరుప్పరకుండ్రం వివాదం హిందూ ఓటర్లను ప్రభావితం చేసింది
- మైనారిటీ ప్రాధాన్యత ఆరోపణలు డీఎంకేపై భారమయ్యాయి
- అభివృద్ధి అజెండా కంటే భావోద్వేగాలే నిర్ణయాత్మకం
- తమిళ రాజకీయాల్లో కొత్త శకం ప్రారంభానికి సంకేతాలు



**తమిళనాడు, (డిడి9 వార్త):**

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు రాష్ట్ర రాజకీయాల్లో భారీ మార్పులకు దారి తీస్తున్నాయి. ఇప్పటి వరకు స్థిరంగా ఉన్న శక్తిసామ్యాన్ని పూర్తిగా మార్చేస్తూ కొత్త రాజకీయ శక్తిగా తమిళగ వెత్రి కళగం ఎదుగుతోంది. ప్రముఖ నటుడు విజయ్ స్థాపించిన ఈ పార్టీ 100కు పైగా స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతూ అధికారానికి దగ్గరగా చేరుకోవడం సంచలనంగా మారింది. ఇది కేవలం ఎన్నికల విజయం మాత్రమే కాకుండా, తమిళ రాజకీయాల్లో కొత్త అధ్యాయం ఆరంభానికి సంకేతంగా విశ్లేషకులు భావిస్తున్నారు.

ఇదే సమయంలో మొన్నటి వరకు అధికారంలో ఉన్న ద్రవిడ మున్నేట్ర కళగం పార్టీ తీవ్ర నిరాశలో మునిగిపోయింది. ఒకప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో అగ్రస్థానంలో నిలిచిన ఈ పార్టీ ప్రస్తుతం మూడో స్థానానికి పడిపోవడం విశేషం. ప్రస్తుతం డీఎంకే సుమారు 58 స్థానాల్లో మాత్రమే ఆధిక్యంలో కొనసాగుతుండటం పార్టీ శక్తి ఎంతగా క్షీణించిందో సూచిస్తోంది.

ఈ ఫలితాలకు అనేక కారణాలు ఉన్నప్పటికీ, ముఖ్యంగా వారసత్వ రాజకీయాలపై ప్రజల్లో పెరిగిన అసంతృప్తి

..మిగతా 2లో

# తెలంగాణలో బీజేపీదే అధికారం

- అసెంబ్లీ ఫలితాలపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు స్పందన
- ఇండియా కూటమికి ప్రజలు తగిన బుద్ధి చెప్పారన్న వ్యాఖ్య
- బెంగాల్ విజయం దేశ రాజకీయాల్లో కీలక మలుపు అన్న అభిప్రాయం
- కమ్యూనిస్టులు–టీఎంసీ పాలనకు ముగింపు పలికిన ఓటర్లు
- అస్సాంలో మూడోసారి అధికారంలోకి బీజేపీ కూటమి
- అవినీతి రహిత పాలనకే ప్రజల మద్దతు లభించిందన్న వాదన
- ఉత్తరాది–దక్షిణాది విభేదాలు రేపిన కూటమిపై విమర్శలు
- తమిళనాడులో డీఎంకే క్షీణతపై కీలక వ్యాఖ్యలు
- మైనార్టీల మద్దతు పెరుగుతోందన్న బీజేపీ విశ్వాసం
- మే 10 సభకు భారీగా హాజరు కావాలని పిలుపు



**హైదరాబాద్, (డిడి9 వార్త):**

తాజా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై రామచందర్‌రావు కీలక వ్యాఖ్యలు చేశారు. దేశవ్యాప్తంగా వచ్చిన ఈ ఫలితాలు ఇండియా కూటమిపై ప్రజలు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసినట్లుగా స్పష్టం చేస్తున్నాయని

..మిగతా 2లో

# చరిత్ర తిరగ రాయాల్సిన సమయం ఆసన్నమైంది

- నాయకుల అధికార దాహం వల్ల ప్రజల్లో విసుగు
- భ్రష్టుపట్టిన రాజకీయ చరిత్రపై ఆగ్రహం
- వ్యవస్థలో మార్పు అవసరమని స్పష్టం
- కొత్త రాజకీయ శక్తులు ఉద్భవించాల్సిన సమయం
- ప్రజల భాగస్వామ్యంతో మార్పు సాధ్యమని సందేశం
- ఈ విషయాన్ని తమిళ ప్రజలు నిరూపించారన్న కవిత
- ఈ దేశానికి తమిళ ప్రజలు ఒక సంకేతం పంపించారని వ్యాఖ్య



**హైదరాబాద్, (డిడి9 వార్త):**

తమిళనాడు ఎన్నికల ఫలితాలు దేశ రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీసిన వేళ, తెలంగాణ రక్షణ సేన వ్యవస్థాపకురాలు కవిత చేసిన సోషల్ మీడియా పోస్ట్ ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్ గా మారింది. ప్రస్తుతం ఉన్న రాజకీయ వ్యవస్థలు, నాయకుల అధికార దాహంతో ప్రజలు విసిగిపోయారని, భ్రష్టుపట్టిన ఈ చరిత్రను మార్చడానికి కొత్త రాజకీయ శక్తులు ఉద్భవించాల్సిన సమయం ఆసన్నమైందని ఆమె పిలుపునిచ్చారు. తమిళనాడు ప్రజలు ఇచ్చిన తీర్పు కేవలం ఒక రాష్ట్రానికే

..మిగతా 2లో

## విభజన రాజకీయాలకు చెంపపెట్టు

**మొదటిపేజీ తరువాయి**

ఎన్నికల ఫలితాలు చెంపపెట్టులాంటివని విమర్శించారు.

కరీంనగర్‌లో జరిగిన పీఎంజే జ్యువెల్లరీ దుకాణ కాల్పుల ఘటనలో గాయపడి చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించిన అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన, రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజలను విభజించే ప్రయత్నాలు ఎప్పటికీ ఫలించవని స్పష్టం చేశారు. ప్రజలు అభివృద్ధి, పరిపాలన ఆధారంగా తీర్పు ఇస్తారని, తాజా ఎన్నికల ఫలితాలు అందుకు నిదర్శనమని పేర్కొన్నారు.

తమిళనాడు రాజకీయాలను ఉదాహరణగా ప్రస్తావించిన బండి సంజయ్, అక్కడ సీఎం స్థాయి నాయకుడు తన సొంత నియోజకవర్గంలో ఓడిపోవడం ప్రజల అసంతృప్తికి సంకేతమని అన్నారు. ప్రజల భావోద్వేగాలతో ఆడుకునే రాజకీయాలకు ఇది గట్టి సమాధానమని వ్యాఖ్యానించారు.

తెలంగాణలోనూ ఇలాంటి రాజకీయాలు కొనసాగుతున్నాయని ఆరోపించిన ఆయన, ఉత్తరాది-దక్షిణాది అంటూ విభజన సృష్టించే ప్రయత్నాలు ప్రజలు గుర్తిస్తున్నారని అన్నారు. ఈ విధమైన రాజకీయాలు దీర్ఘకాలంలో నష్టమే తప్ప లాభం ఉండదని హెచ్చరించారు.

దేశవ్యాప్తంగా రాజకీయ పరిస్థితులపై మాట్లాడిన బండి సంజయ్, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంపై ప్రజలకు విశ్వాసం పెరుగుతోందని తెలిపారు. రాబోయే రోజుల్లో అన్ని రాష్ట్రాల్లోనూ డబుల్ ఇంజిన్ ప్రభుత్వాలు ఏర్పడతాయని ధీమా వ్యక్తం చేశారు. అభివృద్ధి, సంక్షేమం, పారదర్శక పాలనతోనే ప్రజల మద్దతు లభిస్తుందని ఆయన పేర్కొన్నారు.

ఇదిలా ఉండగా, కరీంనగర్‌లోని పీఎంజే జ్యువెల్లరీ దుకాణంలో ఇటీవల జరిగిన కాల్పుల ఘటనపై బండి సంజయ్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఘటనలో గాయపడిన బాధితులను ఆసుపత్రిలో పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు.

ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, బాధిత కుటుంబాలకు అండగా నిలవడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. అయితే కొందరు ఈ ఘటనను రాజకీయ కోణంలో చూస్తూ విమర్శలు చేయడం సరైంది కాదని అన్నారు. ఇలాంటి విషాద ఘటనల సమయంలో రాజకీయాలకంటే మానవత్వం ముందుండాలని సూచించారు.

దుకాణ యాజమాన్యంతో కూడా మాట్లాడినట్లు బండి సంజయ్ తెలిపారు. బాధితులకు అవసరమైన సహాయం అందించేందుకు ముందుకు రావాలని యాజమాన్యాన్ని కోరినట్టు చెప్పారు. సమాజం మొత్తం ఇలాంటి సందర్భాల్లో బాధితులకు అండగా నిలవాల్సిన అవసరం ఉందని అన్నారు.

కాల్పుల ఘటనపై సమగ్ర విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. చట్టవ్యవస్థను కట్టుదిట్టం చేయాలని, ప్రజల భద్రతపై ప్రభుత్వం మరింత దృష్టి సారించాలని సూచించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.మొత్తంగా, రాజకీయాలపై ఘాటు విమర్శలు చేస్తూనే, సామాజిక బాధ్యతను గుర్తుచేస్తూ బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఒకవైపు ఎన్నికల ఫలితాలపై విశ్లేషణ చేస్తూ, మరోవైపు బాధితులకు మద్దతు ప్రకటించడం ద్వారా ఆయన రాజకీయ, సామాజిక అంశాలను సమతూకంగా ప్రస్తావించారు. రాష్ట్ర రాజకీయాల్లో జరుగుతున్న పరిణామాలు, కేంద్ర నాయకత్వంపై పెరుగుతున్న విశ్వాసం, అలాగే భద్రతా అంశాలపై ఉన్న ఆందోళనలు—all కలిసి ఈ వ్యాఖ్యలకు మరింత ప్రాముఖ్యత తీసుకువచ్చాయి. రాబోయే రోజుల్లో ఈ అంశాలపై రాజకీయ చర్చ మరింత ముదిరే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## కరీంనగర్ చరిత్రకే మాయని మచ్చ

**మొదటిపేజీ తరువాయి**

చేసినంత పనిచేశారని, కాల్పుల్లో చనిపోయారేమోనని భయపడి పారిపోయారే తప్ప, పోలీసులు వస్తారని భయంతో కాదని తెలిపారు. కేసీఆర్ చేపట్టిన అనేక సంక్షేమ పథకాలతో రక్షణ విభాగంలో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది అన్నారు. రేవంత్ పాలనలో తెలంగాణ బీహార్.. యూపీని తలపిస్తుందని అన్నారు. కరీంనగర్ చరిత్రకే ఈ ఘటన మాయని మచ్చ అన్నారు. నగల షాపులో నాలుగైదు కోట్ల సంపదను దోచుకున్నారని, గంటలు గడుస్తున్నా పట్టుకోవడంలో పోలీసులు విఫలమయ్యారు అన్నారు. రాష్ట్ర హోంశాఖ సీఎం చేతిలో ఉంది సీఎం ఏం చేస్తున్నారు, పోలీసులు ఏం చేస్తున్నారు అని ప్రశ్నించారు. చందానగర్ ఘటన ఏమైందో ఇప్పటికీ తెలియదని కోటీలో ఏటీఎం వద్ద తుపాకులతో కాల్పులు జరిపి నగదు ఎత్తుకుపోయారు అని గుర్తు చేశారు.

రాజధానితో పాటు.. కరీంనగర్ లో భద్రత కరువైంది అన్నారు. తెలంగాణలో శాంతిభద్రతలు అనాధగా మారాయని కరీంనగర్ సేఫ్ సిటీగా చేయాలని 760 కెమెరాలు ఏర్పాటు చేశాం అని గుర్తు చేశారు. ప్రజలను చైతన్యవంతులను చేసి... సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించాం అని అన్నారు. నేరం చేయాలి అంటే భయపడాలి అని కార్యక్రమాలు చేపట్టాం అని తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో శాంతిభద్రతలు భేష్ తెలంగాణ అవతరించిన తర్వాత.. పోలీసులకు 350 కోట్లతో కొత్త వాహనాలు ఇచ్చాం అని కెసిఆర్ శాంతిభద్రతలకు ప్రాధాన్యతనిచ్చారని తెలిపారు. నేరం చేయాలంటే భయపడాలని ఇంటర్ సెప్టర్ వాహనాలను తీసుకువచ్చారని, కాంగ్రెస్ పాలనలో పోలీసులంటే భయం లేకుండా పోయింది అన్నారు.

చివరకు పోలీసుల బండ్లలో డీజిల్ లేని పరిస్థితులు వచ్చాయి అని అన్నారు. ఇంత జరుగుతున్న ప్రభుత్వం ఏం చేస్తుంది అని పట్టపగలు తుపాకులతో సంచరిస్తుంటే పోలీసులు ఏం చేస్తున్నారు. సామాన్యుడి పై కేసులు పెట్టి ఇబ్బందులు పెట్టడమేనా పోలీసులంటే.. కాంగ్రెస్ పాలనలో తెలంగాణలో శాంతి భద్రతలు అడుగంటాయి అని విమర్శించారు. దాడికి పాల్పడిన వారు మాస్కులు కూడా ధరించలేదు అయినా పట్టుకునే తెలివి పోలీసులకు లేకుండా పోయింది అన్నారు. వెంటనే నాకాబంధీ చేసి... పట్టుకోవాల్సి ఉండే అని తెలంగాణలో చేతగాని ప్రభుత్వం.. పోలీసు యంత్రాంగం ఉందని విమర్శించారు.

విద్యాశాఖ, హోంశాఖ, మున్సిపల్ శాఖలు దగ్గర పెట్టుకున్నారే తప్ప ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదు అన్నారు. సీఎం ఇప్పటికైనా మేలుకోవాలి అని ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇప్పటికైనా పాలకులు వచ్చి పరమార్శించిన పాపాన పోలేదని ప్రజల ప్రాణాలను ప్రభుత్వం హీనంగా చూస్తుంద అన్నారు. రాజకీయ కక్షలు తప్ప.. రెండేండ్లలో ఏం చేయలేదు ని గుర్తు చేశారు. ఈ



సమావేశంలో హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తమిళ రాజకీయాల్లో సంచలనం

**మొదటిపేజీ తరువాయి**

ప్రధానంగా కనిపిస్తోంది. ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ తర్వాత పార్టీ భవిష్యత్తును నడిపించబోయే నాయకుడిగా ఎదిగిన ఉదయనిధి స్టాలిన్ ప్రవర్తన, వ్యాఖ్యలు పార్టీకి ప్రతికూలంగా మారాయని రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

రాజకీయాల్లో మాట ఎంత కీలకమో ఈ ఎన్నికలు మరోసారి స్పష్టం చేశాయి. ఉదయనిధి స్టాలిన్ పలుసార్లు చేసిన వ్యాఖ్యలు ప్రజల్లో తీవ్ర చర్చకు దారి తీశాయి. ముఖ్యంగా సనాతన ధర్మంపై ఆయన చేసిన వ్యాఖ్యలు పెద్ద ఎత్తున వివాదాస్పదమయ్యాయి. సనాతన ధర్మాన్ని వ్యాధులతో పోల్చడం, దాన్ని నిర్మూలించాలనే అభిప్రాయాలు వ్యక్తం చేయడం వంటి వ్యాఖ్యలు మెజారిటీ వర్గాల మనోభావాలను దెబ్బతీశాయని విశ్లేషకులు చెబుతున్నారు. ఈ వ్యాఖ్యలపై న్యాయస్థానాల నుంచి కూడా స్పందన రావడం గమనార్హం. మద్రాస్ హైకోర్టు కూడా ఈ వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణించడం రాజకీయ వాతావరణాన్ని మరింత వేడెక్కించింది. ముఖ్యంగా ఈ వివాదాలపై పార్టీ అధినేత స్టాలిన్ స్పష్టమైన ఖండన చేయకపోవడం కూడా ప్రజల్లో అసంతృప్తికి దారితీసిందని చెబుతున్నారు.

ఇక పార్టీకి చెందిన ఇతర నేతలు కూడా ఇదే తరహా వ్యాఖ్యలు చేయడం పరిస్థితిని మరింత క్లిష్టం చేసింది. ఇది డీఎంకే పై ఒక ప్రత్యేక వర్గానికి వ్యతిరేకంగా ఉన్న భావనను బలపరిచింది. ఫలితంగా, ఎన్నికల సమయంలో ఈ అంశం కీలక ప్రచార ఆయుధంగా మారింది. తిరుప్పరకుండ్రం వివాదం కూడా డీఎంకేకు పెద్ద దెబ్బగా మారింది. తిరుప్పరకుండ్రం సుబ్రమణ్య స్వామి ఆలయం కు సంబంధించిన అంశం రాష్ట్రవ్యాప్తంగా చర్చకు దారితీసింది. ఆధ్యాత్మికంగా ప్రాముఖ్యత ఉన్న ఈ ప్రాంతంలో హిందూ సంఘాలు చేసిన డిమాండ్లపై ప్రభుత్వం తీసుకున్న వైఖరి వివాదాస్పదమైంది. న్యాయస్థానం అనుమతి ఇచ్చినప్పటికీ అమలు చేయకపోవడం ప్రభుత్వం పై విమర్శలకు కారణమైంది. ఈ పరిణామాలు హిందూ ఓటర్లలో అసంతృప్తిని పెంచినట్లు భావిస్తున్నారు. ముఖ్యంగా మైనారిటీ వర్గాలను సంతృప్తి పరచడంపై అధిక ప్రాధాన్యత ఇచ్చారనే ఆరోపణలు డీఎంకేకు వ్యతిరేకంగా మారాయి. ఈ భావన ఎన్నికల ఫలితాల్లో ప్రతిఫలించిందని విశ్లేషకులు చెబుతున్నారు.

ఇదే సమయంలో డీఎంకే ప్రచారం చేసిన అభివృద్ధి నమూనా, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలను పెద్దగా ఆకట్టుకోలేకపోయాయి. 'ద్రవిడ మోడల్' అనే పేరుతో చేసిన ప్రచారం కంటే భావోద్వేగ అంశాలే ఎన్నికల్లో కీలక పాత్ర పోషించాయి. ప్రజలు అభివృద్ధి కంటే తమ ఆత్మగౌరవం, విశ్వాసాలకు ప్రాధాన్యం ఇచ్చారని విశ్లేషణలు సూచిస్తున్నాయి. మరోవైపు టీవీకే మాత్రం ఈ అసంతృప్తిని సమర్థంగా వినియోగించుకుంది. ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతూ ప్రజల్లో మార్పు అవసరాన్ని ప్రతిబింబించింది. యువత, మధ్యతరగతి ఓటర్లలో ఈ పార్టీకి గణనీయమైన మద్దతు లభించినట్లు తెలుస్తోంది. మొత్తంగా చూస్తే, తమిళనాడు ఎన్నికల ఫలితాలు కేవలం ప్రభుత్వ మార్పుకే పరిమితం కాకుండా రాజకీయ ధోరణుల్లో మార్పుకు సంకేతంగా నిలుస్తున్నాయి. టీవీకే విజయం కొత్త రాజకీయ శకానికి నాంది పలుకుతుండగా, డీఎంకే పరాజయం పార్టీకి అవసరాన్ని గుర్తుచేస్తోంది. భవిష్యత్తులో తమిళ రాజకీయాలు మరింత పోటీగా మారనున్నాయనే సంకేతాలు ఈ ఫలితాలు స్పష్టంగా ఇస్తున్నాయి.

## బెంగాల్‌లో బీజేపీ జయఖేతనం

**మొదటిపేజీ తరువాయి**

సాగి బెంగాల్ కోటను ఛేదించింది. దీదీ అప్రతిహత యాత్రకు ముగింపు పలుకుతూ కమలనాథులు చారిత్రక విజయాన్ని నమోదు చేశారు.

2021 అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఆశలు తారుమారయ్యాయి. ఆ ఎన్నికల్లో మమతా బెనర్జీ సత్తా చాటుతూ ఘన విజయం సాధించగా, బీజేపీ అనేక స్థానాలను స్వల్ప ఓట్ల తేడాతో కోల్పోయింది. ముఖ్యంగా 10 వేల లోపు ఓట్ల తేడాతో దాదాపు 40 స్థానాలు, 5 వేల లోపు తేడాతో మరో 20 స్థానాలు చేజారడం పార్టీకి గుణపాఠమైంది. ఈ అనుభవం తర్వాత బెంగాల్ రాజకీయ సమీకరణాన్ని అర్థం చేసుకున్న కమలనాథులు పూర్తిగా వ్యూహాన్ని మార్చుకున్నారు.

ఈ మార్పులో కీలక పాత్ర పోషించిన వ్యక్తుల్లో సునీల్ భన్సల్ ఒకరు. ఆయనను రాష్ట్ర ఇన్‌ఛార్జిగా నియమించి పార్టీ నిర్మాణాన్ని పునర్వ్యవస్థీకరించారు. టికెట్ల కేటాయింపులో గతంలోలా ప్రముఖులు, ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతలకు అధిక ప్రాధాన్యం ఇవ్వకుండా క్షేత్రస్థాయి నాయకత్వానికి పెద్దపీట వేశారు. ప్రతి బూత్‌లో కనీసం 300 ఓట్లు సమీకరించగల సామర్థ్యం ఉన్న వారికే టికెట్లు ఇవ్వడం ద్వారా బలమైన కేడర్‌ను నిర్మించారు.

ఈ ఎన్నికల్లో ప్రధానంగా నిలిచిన అంశం బూత్ స్థాయి మేనేజ్‌మెంట్. అమిత్ షా ప్రత్యక్ష పర్యవేక్షణలో 'పన్నా ప్రముఖ్' వ్యవస్థను విస్తృతంగా అమలు చేశారు. ప్రతి కార్యకర్త 10 నుంచి 15 కుటుంబాలతో సంబంధాలు పెంచుకుని కనీసం 30 నుంచి 60 ఓటర్లను పోలింగ్‌కు తీసుకురావడంపై దృష్టి పెట్టారు. పోలింగ్ కేంద్రాలను బలమైనవి, మధ్యస్థాయి, బలహీనమైనవి అని వర్గీకరించి ప్రత్యేక వ్యూహాలు అమలు చేశారు.

ఇంకా బీజేపీ ఎన్నికల నిర్వహణలో చూపిన పట్టుదల స్పష్టంగా కనిపించింది. రాష్ట్రంలోని 152కు పైగా నియోజకవర్గాల్లోని దాదాపు 44 వేల పోలింగ్ కేంద్రాల కార్యకలాపాలను నిశితంగా పర్యవేక్షించారు. పన్నా ప్రముఖ్ వ్యవస్థను సునీల్ భన్సల్ పర్యవేక్షించగా, బూత్ స్థాయి సమన్వయాన్ని భూపేంద్ర యాదవ్ నిర్వహించారు. ఈ సమన్వయం వల్లే రాష్ట్రంలో సుమారు 92 శాతం పోలింగ్ నమోదైందని అంచనా.

ప్రచారంలో కూడా బీజేపీ వ్యూహం గణనీయంగా మారింది. గత ఎన్నికల్లో నేరుగా మమతా బెనర్జీని లక్ష్యంగా చేసుకోవడం ప్రతికూలంగా మారడంతో, ఈసారి స్థానిక ఎమ్మెల్యేల పనితీరును ఎత్తిచూపింది. దాదాపు 220 నియోజకవర్గాల్లో టీఎంసీ ఎమ్మెల్యేలపై 'ఛార్జ్ షీట్లు' విడుదల చేసి ప్రజల్లోకి తీసుకెళ్లింది. అవినీతి, అభివృద్ధి లోపం వంటి అంశాలను ప్రధానంగా ప్రస్తావించింది.

అదేవిధంగా 10 వేల కిలోమీటర్లకు పైగా 'పరివర్తన్ యాత్ర' చేపట్టి గ్రామీణ స్థాయిలో పార్టీ ప్రభావాన్ని పెంచింది. దీని ఫలితంగా టీఎంసీ కూడా తమ అభ్యర్థుల్లో పెద్ద ఎత్తున మార్పులు చేయాల్సి వచ్చింది. దాదాపు 77 మంది అభ్యర్థులను మార్చుకోవడం పరిస్థితి తీవ్రతను తెలియజేసింది.

ఇక మమతా బెనర్జీకి ఈసారి పరిస్థితులు పూర్తిగా అనుకూలించలేదు. ఎన్నికల ప్రకటన తర్వాత అధికార యంత్రాంగంలో మార్పులు, దర్యాప్తు సంస్థల చర్యలు టీఎంసీపై ఒత్తిడిని పెంచాయి. అదనంగా కేంద్ర సాయుధ బలగాల భారీ మోహరింపు కూడా ఎన్నికల వాతావరణాన్ని ప్రభావితం చేసింది. దీంతో అధికార పార్టీ కార్యకర్తల దూకుడు తగ్గినట్లు విశ్లేషణలు సూచిస్తున్నాయి. బీజేపీ మేనిఫెస్టో కూడా కీలక పాత్ర పోషించింది. మహిళలు, యువత, రైతులను లక్ష్యంగా చేసుకుని ఆకర్షణీయ హామీలు ఇచ్చింది. మహిళలకు నెలకు రూ.3,000, గర్భిణులకు రూ.21,000, ఉచిత బస్సు ప్రయాణం, ఉద్యోగాల్లో 33 శాతం రిజర్వేషన్ వంటి వాగ్దానాలు విస్తృత చర్చకు దారి తీశాయి. యువతకు భృతి, రైతులకు అధిక మద్దతు ధరల హామీలు కూడా ప్రభావం చూపించాయి. ఉత్తర బెంగాల్ ప్రాంతంలో బీజేపీ పట్టు మరింత బలపడింది. ముఖ్యంగా రాజబోంగ్షి వర్గాల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని ప్రచారం చేయడం ద్వారా ఆ ప్రాంతంలో ఓటు శాతం పెంచుకుంది. ఈ వ్యూహం సీట్ల పెరుగుదలకు దోహదపడింది. అదేవిధంగా శాంతిభద్రత, సరిహద్దు భద్రత అంశాలను ప్రధాన ఎజెండాగా మలిచింది. అక్రమ చొరబాట్లు, పశువుల అక్రమ రవాణా వంటి అంశాలను ఎత్తిచూపుతూ ఓటర్లలో భద్రతా భావనను పెంచే ప్రయత్నం చేసింది. అధికారంలోకి వచ్చిన 45 రోజుల్లో సరిహద్దు కంచె నిర్మాణం పూర్తి చేస్తామని హామీ ఇచ్చింది. ప్రచారంలో స్థానిక నాయకత్వానికి ప్రాధాన్యం ఇవ్వడం కూడా బీజేపీ విజయానికి కారణమైంది. సువేందు అధికారి, సుకాంత్ మజుందార్, దిలీప్ ఘోష్ వంటి నేతలను ముందుకు తీసుకువచ్చి 'బయటవారు' అన్న విమర్శను తగ్గించే ప్రయత్నం చేసింది. కీలక ప్రాంతాల్లో మాత్రం కేంద్ర నాయకత్వం నేరుగా రంగంలోకి దిగి ప్రచారం నడిపింది. మొత్తంగా చూసుకుంటే, బీజేపీ అమలు చేసిన సమగ్ర వ్యూహం, క్షేత్రస్థాయి పటిష్ట నిర్మాణం, లక్ష్యబద్ధమైన ప్రచారం కలిసి బెంగాల్ రాజకీయాల్లో చారిత్రక మార్పుకు దారితీశాయి. మమతా బెనర్జీ ఆధిపత్యానికి ముగింపు పలుకుతూ కమలనాథులు కొత్త అధ్యాయాన్ని ప్రారంభించినట్లైంది.

## కేరళలో యూడీఎఫ్ విజయం వెనుక రేవంత్ వ్యూహం

**మొదటిపేజీ తరువాయి**

మారింది. కేరళలో యూడీఎఫ్ విజయంలో రేవంత్ రెడ్డి పాత్ర కీలకమైందని వారు పేర్కొంటున్నారు. తెలంగాణ ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి కేరళ ఎన్నికల్లో క్రియాశీలకంగా వ్యవహరించారని తెలిపారు.

ఎన్నికల ప్రచార సమయంలో రేవంత్ రెడ్డి నేరుగా కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్పై విమర్శలు గుప్పించారని దయాకర్ గుర్తుచేశారు. రాష్ట్ర అభివృద్ధి, పరిపాలన అంశాలపై విజయన్‌ను నిలదీసిన రేవంత్, ప్రజల్లో చర్చకు దారి తీసేలా ప్రచారం నిర్వహించారని అన్నారు.

అదేవిధంగా కేరళ అభివృద్ధిపై పినరయి విజయన్‌కు రేవంత్ రెడ్డి లేఖలు కూడా రాశారని తెలిపారు. ఈ లేఖల ద్వారా రాష్ట్ర పరిపాలనలో ఉన్న లోపాలను ఎత్తిచూపారని పేర్కొన్నారు. దీనివల్ల కేరళ ప్రజల్లో అవగాహన పెరిగిందని కాంగ్రెస్ నేతలు అభిప్రాయపడ్డారు.

ఇక తెలంగాణలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కూడా రేవంత్ రెడ్డి కేరళలో ప్రచారం చేసినట్లు దయాకర్ తెలిపారు. తెలంగాణ మోడల్‌ను ఉదాహరణగా చూపిస్తూ ప్రజలకు ప్రత్యామ్నాయాన్ని వివరించారని చెప్పారు. ఇది ఓటర్లపై ప్రభావం చూపిన అంశాల్లో ఒకటిగా భావిస్తున్నారు.

మరోవైపు ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్ కూడా రేవంత్ రెడ్డి పాత్రను ప్రశంసించారు. ఒక్క డైలాగ్‌తోనే ఎన్నికల దిశను మార్చేలా రేవంత్ ప్రసంగాలు ప్రభావం చూపాయని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో చేసిన వ్యాఖ్యలు ప్రజల్లో చైతన్యం కలిగించాయని పేర్కొన్నారు.

"విజయన్ టైం అయిపోయింది" అన్న రేవంత్ వ్యాఖ్య కేరళలో పెద్ద చర్చకు దారి తీసిందని బల్మూరి వెంకట్ తెలిపారు. ఈ వ్యాఖ్య ఎన్నికల ప్రచారంలో ప్రధాన అంశంగా మారిందని అన్నారు. ప్రజల్లో మార్పు అవసరం ఉన్నదనే భావనను బలపరిచిందని విశ్లేషించారు.

కేరళలో జరిగిన సభల్లో రేవంత్ రెడ్డి ప్రసంగాలు పార్టీ అభ్యర్థులకు మానసికంగా బలం ఇచ్చాయని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ఎన్నికల సమయంలో ఆయన పాల్గొన్న కార్యక్రమాలు యూడీఎఫ్ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపాయని పేర్కొంటున్నారు. ఇక ఈ ఎన్నికల ఫలితాలతో రేవంత్ రెడ్డి జాతీయ స్థాయిలో కూడా మరింత గుర్తింపు పొందుతున్నారన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. తెలంగాణలో అమలు చేస్తున్న పథకాలను ఇతర రాష్ట్రాల్లో ప్రస్తావించడం ద్వారా ఆయన రాజకీయ ప్రభావాన్ని విస్తరించుకుంటున్నారని విశ్లేషకులు భావిస్తున్నారు. మొత్తంగా చూస్తే, కేరళలో యూడీఎఫ్ విజయం అనేక అంశాల సమ్మిళిత ఫలితం అయినప్పటికీ, రేవంత్ రెడ్డి ప్రచారం కూడా కీలక పాత్ర పోషించిందని కాంగ్రెస్ నేతలు పేర్కొంటున్నారు. ఈ పరిణామాలు భవిష్యత్తులో జాతీయ రాజకీయాల్లో ఆయన పాత్రను మరింత విస్తరించే అవకాశాలను సూచిస్తున్నాయి.




## తెలంగాణలో బీజేపీదే అధికారం

**మొదటిపేజీ తరువాయి**

ఆయన అన్నారు. ఈ ఫలితాలు కేవలం కొన్ని రాష్ట్రాలకు పరిమితం కాకుండా జాతీయ స్థాయిలో రాజకీయ దిశను మార్చే సంకేతాలుగా కనిపిస్తున్నాయని వ్యాఖ్యానించారు.

ఇదే సందర్భంగా తెలంగాణ రాజకీయాలపై కూడా ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. దేశంలో చోటుచేసుకుంటున్న మార్పులు త్వరలోనే తెలంగాణలో కూడా కనిపిస్తాయని, రాబోయే రోజుల్లో భారతీయ జనతా పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. ప్రజల్లో మార్పు కోరిక పెరుగుతోందని ఆయన అభిప్రాయపడ్డారు. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ సాధించిన విజయంపై రామచందర్‌రావు హర్షం వ్యక్తం చేశారు. దాదాపు 33 సంవత్సరాల కమ్యూనిస్టు పాలన, ఆ తర్వాత 15 సంవత్సరాల తృణమూల్ కాంగ్రెస్ పాలనకు ముగింపు పలికిన ప్రజలు ఇప్పుడు కొత్తరాజకీయ మార్పును స్వాగతిస్తున్నారని అన్నారు. బెంగాల్ కోటను బీజేపీ ఛేదించడం చారిత్రాత్మక పరిణామమని పేర్కొన్నారు. అస్సాంలో కూడా బీజేపీ కూటమి మూడోసారి అధికారంలోకి రావడం పార్టీ పాలనపై ప్రజల నమ్మకానికి నిదర్శనమని తెలిపారు. కుటుంబపరమైన రాజకీయాలు లేకుండా, అవినీతి రహితంగా పాలన అందించడమే విజయానికి కారణమని ఆయన చెప్పారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలన సాగించడంలో బీజేపీ విజయం సాధించిందని వివరించారు.

ఇండియా కూటమిపై ఆయన తీవ్ర విమర్శలు గుప్పించారు. ఉత్తరాది-దక్షిణాది మధ్య విభేదాలు సృష్టించే ప్రయత్నాలు చేసిన ఈ కూటమికి ప్రజలు తగిన సమాధానం ఇచ్చారని అన్నారు. దేశ సమగ్రతకు విఘాతం కలిగించే రాజకీయాలను ప్రజలు తిరస్కరించారని పేర్కొన్నారు. తమిళనాడు రాజకీయాలపై కూడా రామచందర్‌రావు స్పందించారు. అక్కడ అధికారంలో ఉన్న ద్రవిడ మున్నేట్ర కళగం పార్టీ తీవ్ర ప్రతిఘటనను ఎదుర్కొంటోందని, ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతోందని అన్నారు. రాబోయే రోజుల్లో ఆ పార్టీ స్థితి మరింత క్షీణించే అవకాశముందని అభిప్రాయపడ్డారు. ఇక తెలంగాణలో బీజేపీ బలపడుతోందని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా మైనార్టీ వర్గాల్లో కూడా పార్టీకి మద్దతు పెరుగుతోందని తెలిపారు. కూకట్‌పల్లి ప్రాంతంలో ముస్లిం వర్గాలకు చెందిన పలువురు బీజేపీలో చేరడం దీనికి ఉదాహరణగా పేర్కొన్నారు. ముస్లిం మహిళలు నరేంద్ర మోదీను పెద్దన్నగా భావిస్తున్నారని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు బీజేపీకి అనుకూలంగా మారుతున్నాయని ఆయన విశ్లేషించారు. ప్రజల్లో ఉన్న అసంతృప్తిని గుర్తించి పార్టీ దాన్ని సమర్థంగా వినియోగించుకుంటోందని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో ఈ ప్రభావం స్పష్టంగా కనిపిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా మే 10న జరిగే భారీ బహిరంగ సభపై కూడా ఆయన పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని పరేడ్ మైదానంలో జరిగే ఈ సభకు భారీగా ప్రజలు హాజరుకావాలని కోరారు. ఈ సభ ద్వారా పార్టీ శక్తిని ప్రదర్శించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. మొత్తంగా చూస్తే, తాజా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను ఆధారంగా చేసుకుని బీజేపీ నేతలు దేశవ్యాప్తంగా రాజకీయ మార్పులపై నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణలో కూడా అదే ప్రభావం కొనసాగుతుందనే విశ్వాసంతో పార్టీ ముందుకు సాగుతోంది.

## చరిత్ర తిరగ రాయాల్సిన సమయం ఆసన్నమైంది

**మొదటిపేజీ తరువాయి**

పరిమితం కాదని, అది దేశం మొత్తానికి ఒక బలమైన సంకేతమని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ వ్యాఖ్యల వెనుక ఉన్న అసలు ఉద్దేశం.. తెలంగాణలో నెలకొన్న ప్రస్తుత రాజకీయ పరిస్థితులేనని విశ్లేషకులు భావిస్తున్నారు. ముఖ్యంగా బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల పాలనతో ప్రజలు విసిగిపోయారని భావిస్తున్న కవిత, తన కొత్త పార్టీని ఒక ప్రత్యామ్నాయ శక్తిగా ప్రజల ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు.

తమిళనాడులో సంప్రదాయ రాజకీయాలకు భిన్నంగా వచ్చిన మార్పును ఉదహరిస్తూ, తెలంగాణలో కూడా అటువంటి మార్పు అనివార్యమని కవిత పరోక్షంగా హెచ్చరించారు. రాష్ట్రంలో సుదీర్ఘకాలం అధికారంలో ఉన్న పార్టీలు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో విఫలమయ్యాయని.. అందుకే ప్రజలు ఇప్పుడు కొత్త గొంతుక కోసం ఎదురుచూస్తున్నారని ఆమె ఈ పోస్ట్ ద్వారా చెప్పుకొచ్చారు. పాత రాజకీయ శక్తుల వల్ల వ్యవస్థ దెబ్బతిందని, దానిని ప్రక్షాళన చేయాలంటే సరికొత్త సిద్ధాంతాలతో కూడిన నాయకత్వం రావాలని ఆమె బలంగా విశ్వసిస్తున్నారు.

తన పార్టీ 'తెలంగాణ రక్షణ సేన' కొత్తది కావడం వల్ల, ప్రజలు తమకు ఒక్క అవకాశం ఇస్తారనే ఆశాభావాన్ని ఆమె వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణ రాజకీయ ముఖచిత్రం పూర్తిగా మారుతుందని, పాత శక్తులకు కాలం చెల్లి కొత్త శక్తులు అధికారంలోకి వస్తాయని ఆమె ధీమాగా ఉన్నారు. మార్పు అనేది సమాజానికి సహజమని, తమిళ ప్రజల చైతన్యం తెలంగాణలో కూడా కనిపిస్తుందని ఆమె విశ్లేషించారు. కవిత మాటలు అధికార పక్షాలకు సవాలు విసిరేలా ఉండటమే కాకుండా, రాబోయే రోజుల్లో రాష్ట్ర రాజకీయాల్లో ఆమె తన పార్టీ పాత్రను ఎంత కీలకంగా భావిస్తున్నారో స్పష్టం చేస్తున్నాయి.

# తిరుపతిలో ఘోర రోడ్డు ప్రమాదం..

- అంబులెన్స్ ఢీకొని నలుగురు మృతి
- ఓరందూరు సమీప హైవేపై విషాదం
- ఆగి ఉన్న లారీని వెనుక నుంచి ఢీకొన్న అంబులెన్స్
- ఘటనాస్థలంలోనే నలుగురి ప్రాణాలు కోల్పోవడం
- ఇద్దరికి తీవ్ర గాయాలు.. ఆస్పత్రికి తరలింపు
- కోల్‌కతా నుంచి బెంగళూరుకు రోగి తరలింపు సమయంలో ప్రమాదం
- అంబులెన్స్‌లో డ్రైవర్‌తో కలిపి ఆరుగురు ప్రయాణం

**తిరుపతి, (డిడి9 వార్త):**

తిరుపతి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుని నలుగురు అక్కడికక్కడే మృతి చెందిన ఘటన కలకలం రేపింది. శ్రీకాళహస్తి సమీపంలోని ఓరందూరు హైవేపై అంబులెన్స్, లారీ మధ్య జరిగిన ఈ ప్రమాదం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, హైవే పక్కన ఆగి ఉన్న లారీని వెనుక నుంచి వేగంగా వచ్చిన అంబులెన్స్ ఢీకొట్టింది. ఢీకొన్న తీవ్రతకు అంబులెన్స్ పూర్తిగా ధ్వంసమైపోయింది. ఈ ఘటనలో అంబులెన్స్‌లో ఉన్న నలుగురు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.

ప్రమాదంలో మరో ఇద్దరికి తీవ్ర గాయాలు కావడంతో వెంటనే సమీప ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు వెల్లడించినట్టు సమాచారం.

ప్రాథమిక సమాచారం ప్రకారం, కోల్‌కతా నుంచి ఓ రోగిని మెరుగైన చికిత్స కోసం బెంగళూరుకు అంబులెన్స్‌లో తరలిస్తున్న సమయంలో ఈ ప్రమాదం జరిగింది. అంబులెన్స్‌లో డ్రైవర్‌తో సహా మొత్తం ఆరుగురు ఉన్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

ఓరందూరు వద్ద హైవే పక్కన నిలిపి ఉన్న లారీని అంబులెన్స్ డ్రైవర్ గమనించక పోవడం లేదా అధిక వేగం కారణంగా నియంత్రణ కోల్పోవడం వల్ల ప్రమాదం జరిగినట్టు అనుమానిస్తున్నారు. ఘటనపై పూర్తి వివరాలు తెలుసుకునేందుకు పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు, అత్యవసర సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. గాయపడిన వారికి తక్షణ వైద్యసాయం అందించారు. ఈ ప్రమాదం నేపథ్యంలో హైవేపై కొంతసేపు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. పోలీసులు వెంటనే రహదారిని క్లియర్ చేసి రాకపోకలను పునరుద్ధరించారు. అంబులెన్స్ ప్రయాణంలో ఉన్న వ్యక్తుల వివరాలను సేకరిస్తున్నామని, మృతుల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోందని పోలీసులు తెలిపారు. బాధిత కుటుంబాలకు సమాచారం అందించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ ఘటన రహదారి భద్రతపై మరోసారి ఆందోళనలను వ్యక్తం చేసింది. ముఖ్యంగా హైవేలపై వాహనాలను నిర్లక్ష్యంగా నిలిపివేయడం, అధిక వేగంతో ప్రయాణించడం వంటి అంశాలు ప్రమాదాలకు దారితీస్తున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మొత్తంగా, తిరుపతి జిల్లాలో జరిగిన ఈ ఘోర ప్రమాదం ప్రాంతంలో విషాద వాతావరణాన్ని నెలకొల్పింది. ప్రాణాపాయ పరిస్థితుల్లో ప్రయాణిస్తున్న అంబులెన్స్‌కు ప్రమాదం సంభవించడం మరింత దురదృష్టకరమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## ప్రమాదవశత్తు కాలిపోయిన పంట పొలాలను పరిశీలించిన బోథ్ మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్

**ఆదిలాబాద్ జిల్లా, బోథ్ మే 04(డి డి 9 వార్త ):-**

బోథ్ మండలంలోని కనుగుట్ట గ్రామానికి చెందిన రైతుల జొన్న,మొక్కజొన్న , అలాగే పైపులు,వ్యవసాయ సామాగ్రి లు కాలి బూడిద అయ్యాయి ఈ అగ్నిప్రమాదంలో దాదాపు 80 ఎకరాల వరకు పంట నష్టం జరిగింది ,ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హైదరాబాద్ లో ఉండడం వలన చరవాణి ద్వారా రైతులను అధైర్యపడవద్దు అండగా ఉంటానని. వ్యవసాయ శాఖ మంత్రి గారిని కలిసి నష్టపరిహారం అందించేవిధంగా కృషి చేస్తామని తెలిపారు .

మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్. మాట్లాడుతూ ప్రమాదవశత్తు కాలిపోయిన పంటలకు ప్రభుత్వం ఆయా రైతులకు ఎకరానికి 50 వేల రూపాయల నష్టపరిహారం అందించాలి ,అలాగే తక్షణ సహాయం కింద 20 వేల రూపాయలను అందించాలి అని అన్నారు అదే విధంగా ప్రభుత్వ నిర్లక్ష్యం వళ్ళ జొన్న,మొక్కజొన్న రైతులు ఇప్పటికే చాలా నష్టపోయారు అని అన్నారు

కాంగ్రెస్ ప్రభుత్వం పంటలు టైంకు కొని ఉంటే ఇంత బారి నష్టం జరిగి ఉండేది కాదు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు న్యాయం చేయాలి అని అన్నారు వారంలోపు పరిహారం అందించాలని లేనియెడల రైతులతో కలిసి బీ ఆర్ ఎస్ పార్టీ పక్షానా ధర్నా ,రాస్తారోకో చేస్తామని తెలిపారు .విద్యుత్ శాఖ AE గారు మీరు కరెంట్ స్తంభాలను,వైర్లను సక్రమంగా రైతులకు ఏ ఇబ్బంది లేకుండా చేయండి రైతుల ఫోన్ ఎత్తండి రైతుల సమస్యలను పరిష్కరించండి లేనియెడల రైతులతో కలిసి సబ్ స్టేషన్ ముట్టడిస్తాం రైతు లేనిదే ఈ జగతిలేదు ప్రపంచానికి అన్నం పెట్టే రైతన్నలకు అండగా ఉందాంవీరి వెంట మాజీ సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి,కనుగుట్ట మాజీ వి డి సి అధ్యక్షుడు రవి, గంగమల్లు,మాజీ ఉప సర్పంచ్ రమేష్,నవ్వ రాజు,అశోక్ ,రమేష్,ఇదపు రమేష్, రమణ, పట్టణ అధ్యక్షులు అల్లకొండ ప్రశాంత్,మండల కార్యదర్శి ఎలుక రాజు, బోథ్ వి డి సి అధ్యక్షుడు అల్లకొండ పోతన్న,బోథ్ మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్,బాబేర సర్పంచ్ రవీందర్, మండబొగుడ సర్పంచ్ బాబులల్, కౌట. బి ఉప సర్పంచ్ రమణ,సాగర్ రెడ్డి, రైతులు, బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఉన్నారు



# కరీంనగర్‌లో కన్నీటి దృశ్యం.. పండ్లు అమ్మే బండే..
# కొడుకు పాడెగా మారింది!

- కరీంనగర్ జిల్లాలో హృదయ విదారక ఘటన
- అనారోగ్యంతో మృతిచెందిన కుమారుడు
- శవాన్ని తోపుడు బండిపై ఇంటికి తరలించిన నిరుపేద తల్లిదండ్రులు
- పండ్లు అమ్మి జీవించే కుటుంబంలో తీవ్ర విషాదం
- అంబులెన్స్ వచ్చేలోపే ప్రాణం విడిచిన యువకుడు

**కరీంనగర్ జిల్లా మే 04(డిడి9 వార్త):**

కరీంనగర్ జిల్లాలో అత్యంత విషాదకరమైన సంఘటన వెలుగుచూసింది. కన్నకొడుకు అనారోగ్యంతో మృతిచెందగా, ఆ నిరుపేద తల్లిదండ్రులు అతడి మృతదేహాన్ని తమ తోపుడుబండిపైనే తరలించుకోవాల్సి వచ్చింది. ఈ హృదయ విదారక దృశ్యం స్థానికులను కంటతడి పెట్టించింది.

వివరాల్లోకి వెళితే... శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామానికి చెందిన ఎల్కపెల్లి వీరయ్య, రుక్కమ్మ దంపతులు తోపుడుబండిపై పండ్లు అమ్ముతూ జీవనం సాగిస్తున్నారు. వారి కుమారుడు యాకూబ్ (38) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఆదివారం సాయంత్రం యాకూబ్ ఆరోగ్యం విషమించడంతో తల్లిదండ్రులు అతడిని తమ రేకుల షెడ్డు వద్దకు తీసుకొచ్చి 108 అంబులెన్స్ కోసం ఫోన్ చేశారు. అయితే, అంబులెన్స్ సిబ్బంది అక్కడికి చేరుకునేసరికే యాకూబ్ ప్రాణాలు



విడిచాడు. దీంతో వారు ఏమీ చేయలేక వెనుదిరిగారు. చేసేది లేక, తమ జీవనాధారమైన పండ్ల బండిపైనే కొడుకు మృతదేహాన్ని ఉంచి, ఇంటికి తరలించారు. కళ్లెదుటే జరిగిన ఈ విషాద ఘటనను చూసిన స్థానికులు చలించిపోయారు.

# బక్రీద్ సందర్భంగా జిల్లాలో 7 చెక్ పోస్టుల ఏర్పాటు.

- అక్రమ పశువుల రవాణాను పూర్తిగా అడ్డుకోవాలి.
- చెక్ పోస్ట్ ల వద్ద ప్రతి ఒక్క వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలి.
- 24 గంటలు, షిఫ్ట్ విధానంలో విధుల నిర్వహణ చేపట్టాలి.
- ప్రతిక్షణం అప్రమత్తత తో వాహనాల తనిఖీలు జరగాలి
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్

**ఆదిలాబాద్ జిల్లా బ్యూరో : (డిడి 9 వార్త న్యూస్)**

ఈనెల 27వ తారీఖున జరగనున్న బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఏడు చెక్పోస్టులను ఏర్పాటు చేసి పశువుల అక్రమ రవాణాను అరికట్టడం జరుగుతుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలియజేశారు. ఈరోజు నుండి జిల్లా వ్యాప్తంగా

1. పిప్పర్ వాడ (జైనథ్)
2. ఆనంద్ పూర్ (జైనథ్)
3. శంకర్ గూడ (బేల)
4. లక్ష్మీపూర్ (తలమడుగు)
5. లోకారి (గాదిగూడ)
6. ఉట్నూర్ ఎక్స్ రోడ్ (ఉట్నూర్)
7. ఘన్ పూర్ (బోథ్)

ఈ ఏడు చెక్ పోస్ట్ ల నందు జిల్లా పోలీస్ సిబ్బందిచే 24 గంటలు తనిఖీలు నిర్వహించేలా ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. ఈరోజు ఆదిలాబాద్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో చెక్పోస్ట్ సిబ్బందికి జిల్లా ఎస్పీ పలు సూచనలు చేయడం జరిగింది. చెక్పోస్ట్ కు వచ్చే ప్రతి ఒక్క వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఎలాంటి పశువుల అక్రమ రవాణా జరగకుండా పర్యవేక్షించాలని తెలిపారు. చెక్పోస్టో ఐదు అంతర్రాష్ట్ర చెక్పోస్టులు ఉండగా ఎస్ఐ స్థాయి అధికారిచే పర్యవేక్షణ కొనసాగుతుందని తెలిపారు. సిబ్బంది షిఫ్ట్ విధానంలో విధుల నిర్వహణ చేపట్టాలని ప్రతిక్షణం అప్రమత్తతో ఉండాలని, ఎలాంటి నిర్లక్ష్యం వహించవద్దని తెలిపారు. పశువులతో ఉన్న వాహనాల లో సరైన పత్రాలను, పశువుల యొక్క స్థితిగతులను పరిశీలించాలని తెలిపారు.



వాహనాలలో అక్రమంగా తరలిస్తున్న పశువులు లభించినట్లయితే వెంటనే నిర్దేశించిన గోశాలలకు తరలించాలని తెలిపారు. జిల్లాలో ఎండలు మండిపోతున్న సందర్భంలో సిబ్బంది చెక్పోస్టుల వద్ద జాగ్రత్తలు పాటిస్తూ ఉండాలని తెలిపారు. ఒకవేళ వాహనాలు తనకి జరుగుతున్న సందర్భంలో ఎలాంటి వాహనమైన ఆపకుండా ఎదిరించి పారిపోయినట్లయితే వెంటనే జిల్లా పోలీసు యంత్రాంగాన్ని అప్రమత్తం చేయాలని తదుపరి సిబ్బందికి సమాచారం అందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, సిఐలు బి సునీల్ కుమార్, కె నాగరాజు, ప్రేమ్ కుమార్, జి శ్రావణ్, సిహెచ్ రమేష్, రిజర్వ్ ఎస్ఐలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




Boath Buzurg | 2026.05.04 07:57

# విద్యార్థులకోసం సమ్మెర్ క్యాంప్

**ఆదిలాబాద్ జిల్లా, బోథ్ మే 04(డి డి 9 వార్త ):-**

ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మార్గదర్శకత్వంలో బోథ్ పోలీస్ స్టేషన్ పరిధిలో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ఉచిత సమ్మర్ క్యాంప్ నీ ఏర్పాటు చేయటం జరిగింది బోథ్ పోలీస్ స్టేషన్ ప్రాంగణం. తేదీలు: మే 4 నుండి మే 30 వరకు ప్రతిరోజు ఉదయం 6:00 గంటల నుండి 7:00 గంటల వరకు అర్హత కలిగిన 2వ తరగతి నుండి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు బాల బాలికలు నేర్చుకోదగ్గ అంశాలు ఈ శిబిరంలో నిపుణులైన పోలీస్ సిబ్బంది పర్యవేక్షణలో అనేక అంశాలలో ఉచిత శిక్షణ యోగా,కరాటే,శారీరక సామర్థ్య శిక్షణ,వాలీబాల్, కబడ్డీ, టేబుల్ టెన్నిస్,విద్య (Archery) మరియు క్రికెట్ ,ప్రయోజనాలు ప్రత్యేకతలుఆరోగ్యంతో పాటు క్రమశిక్షణ సెలవుల్లో మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంటూ, శారీరక దృఢత్వం మరియు క్రమశిక్షణ పెంపొందించుకోవచ్చు. పోలీస్ స్టేషన్ సందర్శన పోలీసుల విధులు, ఆయుధాల పనితీరు మరియు డాగ్ స్క్వాడ్ ప్రదర్శనలను దగ్గర నుండి చూసే అవకాశం కల్పిస్తారు ఆసక్తి గల విద్యార్థులు తమ సమీపంలోని పోలీస్ స్టేషన్‌లో పేరు నమోదు చేసుకోవాలి.సంప్రదించాల్సిన నంబర్ మరిన్ని వివరాలకు బోథ్ పోలీస్ స్టేషన్ సంప్రదించవచ్చు.ఈ సమ్మర్ క్యాంప్‌కు సంబంధించి రిజిస్ట్రేషన్ ఫారమ్ లేదా సర్టిఫికేట్ వివరాల గురించి ఏమైనా సందేహాలు ఉన్నా. సప్రదించవలసిందిగా కోరటం జరిగింది.



Boath Buzurg | 2026.05.04 07:26

# ఐచర్ వాహనం చోరీ

- సీసీ కెమెరాలో నిక్షిప్తమైన దుండగుల కదలికలు – కేసు నమోదు చేసి దర్యాప్తు వేగవంతం

**డిడి9 వార్త గుడిహత్నూర్**

మండలంలోని తోషం గ్రామంలో శనివారం అర్ధరాత్రి ఐచర్ వాహనం చోరీకి గురైన ఘటన స్థానికంగా కలకలం రేపింది. గ్రామానికి చెందిన షైక్ అబ్బాస్ తన ఐచర్ వాహనాన్ని గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాల సమీపంలో నిలిపి ఇంటికి వెళ్లాడు. ఆదివారం ఉదయం వచ్చి చూడగా వాహనం కనిపించకపోవడంతో వెంటనే పోలీసులకు సమాచారం అందించాడు. ఈ ఘటనపై బాధితుడు గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. చోరీ ఘటనకు సంబంధించిన దృశ్యాలు సమీపంలోని సీసీ కెమెరాల్లో నమోదైనట్లు తెలిసింది. ఫుటేజ్‌లో గుర్తు తెలియని వ్యక్తులు వాహనాన్ని తీసుకెళ్తున్న దృశ్యాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని సమాచారం. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీకాంత్ మాట్లాడుతూ, బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశాము. సీసీ కెమెరా ఫుటేజ్ ఆధారంగా నిందితులను గుర్తించే ప్రయత్నం జరుగుతోంది. ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు చేపట్టాం. త్వరలోనే నిందితులను పట్టుకుంటాము అని తెలిపారు.







## నిజామాబాద్‌లో భద్రతపై పోలీసుల ప్రత్యేక నిఘా

- **బ్యాంకు మేనేజర్లు, జువెలరీ యజమానులతో సీపీ సమావేశం**

**నిజామాబాద్ జిల్లా, మే 04 (డీడీ9 వార్త) :**

పొరుగు జిల్లాలో ఇటీవల జరిగిన చోరీ ఘటనల నేపథ్యంలో నిజామాబాద్ జిల్లా పోలీసులు భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేశారు. జిల్లా పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య సోమవారం నగరంలోని బ్యాంకు మేనేజర్లు, స్వర్ణకారులు, ఫైనాన్షియర్లు మరియు ఏటీఎం నిర్వహణ అధికారులతో ప్రత్యేక సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నిజామాబాద్ జిల్లా గుండా వెళ్లే 44వ జాతీయ రహదారి మరియు మహారాష్ట్రతో ఉన్న సరిహద్దుల దృష్ట్యా నేరస్తులు వచ్చి వెళ్లే అవకాశం ఎక్కువగా ఉందని, అందువల్ల వ్యాపార సంస్థలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ప్రధానంగా బ్యాంకులు, జువెలరీ దుకాణాల్లో సీసీ కెమెరాల పనితీరును ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోవాలని, అత్యాధునిక అలారం వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా ముప్పును ముందే పసిగట్టవచ్చని సీపీ సూచించారు. పెరుగుతున్న ఆర్థిక లావాదేవీలకు అనుగుణంగా భద్రతా ఏర్పాట్లలో ఎలాంటి రాజీ పడకూడదని, నమ్మకమైన సెక్యూరిటీ గార్డుల నియమకం తప్పనిసరని స్పష్టం చేశారు. రాత్రి వేళల్లో పహారాను పెంచడంతో పాటు, నగదు మరియు బంగారం రవాణా చేసే సమయంలో గోప్యత పాటిస్తూ ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు తారసపడినా లేదా అసాధారణ కార్యకలాపాలు గమనించినా తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

పోలీసు యంత్రాంగం నిరంతరం అండగా ఉంటుందని, వ్యాపార వర్గాలు సైతం సమన్వయంతో వ్యవహరించి నగరాన్ని నేరరహితంగా మార్చడంలో సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ ప్రకాష్, పలువురు సీఐలు, ఎస్సైలతో పాటు లీడ్ బ్యాంకు మేనేజర్ సునీల్ కుమార్, గోల్డ్ అసోసియేషన్ ప్రతినిధులు లక్ష్మీకాంత్, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.





## రైతు బిడ్డకు రాజయోగంనిబద్ధతకు నిదర్శనం బోరంచు.శ్రీకాంత్ రెడ్డి

**ఆదిలాబాద్ 04 మే (డీడీ 9 వార్త న్యూస్ ):**



నమ్ముకున్న సిద్ధాంతం కోసం, జెండా కోసం నిరంతరం శ్రమించే ఒక మంచి కార్యకర్తకు ఏదో ఒకరోజు అగ్రపీఠం దక్కుతుందని బోరంచు.శ్రీకాంత్ రెడ్డి నియామకం నిరూపించిందని డీసీసీ వైస్ ప్రెసిడెంట్ భగునురే.మాధవ్ రావు పటేల్ అన్నారు. ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా బోరంచు. శ్రీకాంత్ రెడ్డి ఎంపిక కావడం కేవలం ఒక నియామకం మాత్రమే కాదు, రెండు దశాబ్దాల కాంగ్రెస్ పార్టీలో నిబద్ధతకు దక్కిన పట్టాభిషేకం,స్వతహాగా రైతు కుటుంబం నుంచి వచ్చిన శ్రీకాంత్ రెడ్డి కు, సామాన్యుల కష్టాలు, రైతన్నలు కన్నీళ్ల వెనకున్న భాద తెలుసు. గత 20 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో ఒక సాధారణ కార్యకర్తగా తన ప్రయాణాన్ని ప్రారంభించి ,పార్టీ గెలిచినా ఓడినా అండగా నిలిచారు. క్షేత్రస్థాయిలో ప్రజల మధ్య ఉంటూ, పార్టీ బలోపేతానికి ఆయన చేసిన కృషిని నేడు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది.నమ్మకం వెనుక ఆయన అంకితభావం ఉంది. తన నియామకానికి సహకరించిన మంత్రులు తుమ్మల. నాగేశ్వర్ రావు, జూపల్లి. కృష్ణా రావు, కీలక సలహాదారుల పట్ల ఆయన వినమ్రతను చాటుకున్నారు. పదవి అనేది ఒక అలంకారం కాదు, అదొక బాధ్యత అని ఆయన మాటలు స్పష్టం చేస్తున్నాయి. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ నేను ఈ స్థాయిలో ఉండటానికి కారణం నా వెనుక ఉన్న కాంగ్రెస్ కుటుంబ సభ్యులే. క్షేత్రస్థాయిలో నాతో నడిచిన ప్రతి కార్యకర్త శ్రమ ఈ పదవిలో ఉందని ముఖ్యమంత్రి ఎనుముల.రేవంత్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తదితర అగ్రనేతలు తనపై పెంచిన నమ్మకాన్ని తప్పకుండా నిరూపించుకుంటానని అయన అన్నారు. బాధ్యతలు చేపట్టనున్న తరుణంలో రైతులోకం శ్రీకాంత్ రెడ్డి నుండి భారీ అంచనాలను పెట్టుకుంది. మార్కెట్కు వచ్చే రైతుకు ఎక్కడా అన్యాయం జరగకుండా, దళారీ వ్యవస్థను అరికట్టడం లక్ష్యంగా మార్కెట్ యార్డ్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం ద్వారా వ్యాపారులకు, రైతులకు మెరుగైన వసతులు కల్పించడం జరుగుతుంది అని ఆయన అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతులకు గిట్టుబాటు ధర అందేలా పర్యవేక్షిస్తా అని అన్నారు. ఒక సామాన్య కార్యకర్త చైర్మన్ పదవిని అధిష్టించడం ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. "రైతు బిడ్డ" సారథ్యంలో ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ ఆదర్శవంతంగా ఎదుగుతుందని, అన్నదాతలకు అసలైన భరోసా దొరుకుతుందని జిల్లా డిసిసి వైస్ ప్రెసిడెంట్ బగునూరే. మాధవ్ రావ్ అన్నారు. ఈ సందర్భంలో డీసీసీ వైస్ ప్రెసిడెంట్ భగునురే. మాధవ్ రావ్ తో పాటు డీసీసీ జనరల్ సెక్రటరీ షేక్.ఇమామ్, సిరికొండ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్. ఇమామ్, సిరికొండ సర్పంచ్ బొడ్డు దత్తు, సోంపల్లి సర్పంచ్ లక్ష్మీకాంత్, యువ నాయకులు అత్తి. సంజీవ్, సిందే.వసంతరావు, తదితరులు పాల్గొన్నారు.

# అధైర్యపడకండి అండగా ఉంటాము

- **కన్గుట్ట అగ్నిప్రమాద బాధిత రైతులకు కల్వకుంట్ల కవిత భరోసా.**
- **బాధిత రైతులతో ఫోన్ లో మాట్లాడిన తెలంగాణ రక్షణ సేన అధినేత కవితక్క.**
- **పూర్తి స్థాయిలో నష్టపరిహారం వచ్చే వరకు తోడుగా ఉంటామని భరోసా.**



**ఆదిలాబాద్ జిల్లా, బోథ్ మే 04(డి డి 9 వార్త ):-**

ఆదివారం బోథ్ లో జరిగిన అగ్నిప్రమాదంలో నష్టపోయిన రైతులకు అన్నివిధాలుగా అండగా ఉంటామని భరోసానిచ్చింది తెలంగాణ రక్షక సేన అధినేత కల్వకుంట్ల కవిత. అగ్నిప్రమాదం జరిగిన చేన్లను తెలంగాణ రక్షక సేన పార్టీ నాయకురాలు మౌనిక రాథోడ్ సందర్శించి, నష్టపోయిన రైతులను పరామర్శించారు.ఈ సందర్భంగా నష్టపోయిన మహిళా రైతులు బోరున విలపిస్తూ నష్ట తీవ్రతను మౌనిక రాథోడ్ దృష్టికి తీసుకొచ్చారు.విలపిస్తున్న మహిళా రైతులను, కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు మౌనిక.అధైర్య పడవద్దని పూర్తి స్థాయిలో నష్ట పరిహారం పొందే వరకు తెలంగాణ రక్షక సేన పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసానిచ్చారు. అక్కడే కవితక్కకు ఫోన్ చేసి బాధిత రైతులతో మాట్లాడించారు. ఫోన్ లో కవితక్క బాధిత రైతులను ఓదార్చారు.నష్టం విషయమై జిల్లా కలెక్టర్ తో మాట్లాడి పూర్తి స్థాయిలో నష్ట పరిహారం అందేలా చూస్తాననీ, రైతులు అధైర్య పడవద్దని అన్ని విధాలుగా తెలంగాణ రక్షక సేన పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ రక్షక సేన నాయకురాలు మౌనిక రాథోడ్ మాట్లాడుతూ వంద ఎకరాల వరకు నష్టం వాటిల్లిందని, రెండు లేదా మూడు రోజులలో పండించిన పంట ఇంటికి చేరే సమయంలో ఈ ప్రమాదం చోటుచేసుకోవడం విచారకరమని, అధిక వర్షాలతో ఖరీఫ్ దిగుబడులు సరిగా రాకపోవడంతో రబీ పంటలపై రైతన్నలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని కానీ ఆ పంటలు సైతం అగ్నికి ఆహుతి కావడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని.కనీసం వచ్చే ఖరీఫ్ సీజన్ కు పెట్టుబడి పెట్టేందుకు సైతం చిల్లిగవ్వ లేని పరిస్థితిలో బాధిత రైతులు ఉన్నారని వెంటనే ప్రభుత్వం నష్టపోయిన రైతన్నలకు అండగా నిలవాల్సిన అవసరం ఉందని, వెంటనే సమగ్రంగా వివరాలు సేకరించి వెంటనే నష్టపోయిన రైతన్నలకు నష్టపరిహారాన్ని అందించాలని డిమాండ్ చేశారు.బోథ్ లో ఒకవేళ ఫైర్ స్టేషన్ ఉంటే ప్రమాద తీవ్రత ఇంతలా ఉండేది కాదని, ఫైర్ స్టేషన్ కావాలని ఎన్నో ఏళ్ల నుండి ఇక్కడి ప్రజలు పోరాటం చేస్తుంటే అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం కనీసం పట్టించుకోలేదని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఫైర్ స్టేషన్ మంజూరు చేస్తున్నట్లు ప్రకటించి నాలుగు నెలలు కావస్తున్న ఇప్పటికీ కూడ ఆచరణకు నోచుకోలేదని, ఇంకెంత మంది, ఎంతమేరకు నష్టం జరిగే వరకు వేచిచూస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే బోథ్ లో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేసేలా ప్రక్రియ ప్రారంభించాలని డిమాండ్ చేశారు.నియోజకవర్గంలో ఇంత పెద్ద ఘటన జరిగితే ఇప్పటి వరకు ఇక్కడి ఎమ్మెల్యే కనీసం స్పందించకపోవడం శోచనీయమనీ, ఫైర్ స్టేషన్ మంజూరులో తామంటే, తాము కారణమంటూ క్రెడిట్ కోసం పాకులాడిన బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు ప్రస్తుతం జరిగిన ఈ ప్రమాదానికి కూడ వారే బాధ్యత తీసుకోవాలని వారి నిర్లక్ష్యం తోనే ప్రమాద తీవ్రత పెరిగిందని అన్నారు. ప్రమాదంలో నష్టపోయిన రైతులు అధైర్యపడొద్దని తెలంగాణ రక్షణ సేన పార్టీ అన్నివిధాలుగా అండగా ఉంటుందని, సంబంధిత అధికారులతో మాట్లాడి నష్టపరిహారం త్వరితగతిన అందేలా కృషి చేస్తామని , నష్ట పరిహారం సకాలంలో అందకపోతే పోరాటం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మౌనిక రాథోడ్ తో పాటు తెలంగాణ రక్షక సేన పార్టీ కు చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.









## నిన్న కన్గుట్ట గ్రామం లో అగ్నికి అహుతి అయిన మొక్క జొన్న & జొన్న పంట ను పరిశీలించి రైతులను పరామర్శించిన తెలంగాణ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ గౌ శ్రీ అన్వేష్ రెడ్డి గారు & డీసీసీ డా నరేష్ జాదవ్ గారు .

**ఆదిలాబాద్ జిల్లా, బోథ్ మే 04(డి డి 9 వార్త ):-**

బోథ్ మండలం కన్గుట్ట గ్రామం లోని నిన్న మొక్క జొన్న & జొన్న పంట ప్రమాదవశత్తు షార్ట్ సర్క్యూట్ వల్ల దగ్ధం అవడం తో జరిగిన పంట నష్టాన్ని పరిశీలించి రైతులను పరామర్శించిన రాష్ట్ర సీడ్ కార్పొరేషన్ చైర్మన్ గౌ శ్రీ సుంకేటా అన్వేష్ రెడ్డి గారు & జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డా నరేష్ జాదవ్ గారు, ఈ సందర్భంగా డా నరేష్ జాదవ్ గారు మాట్లాడుతూ రైతులు కష్ట పడి పండించిన పంట అగ్గి పాలవడం దురదృష్టకరం అని, నిన్న సమయస్ఫూర్తి తో స్పందించి మంటలు అర్పడానికి ప్రయత్నం చేసిన గ్రామస్తులను అభినందించారు, పంట నష్ట పోయిన రైతులు అధైర్య పడొద్దని ఈ సంఘటన పై ప్రభుత్వం స్పందించి ప్రభుత్వం తరపున జరిగిన నష్టాన్ని పరిశీలించి రైతులకు ధైర్యాన్ని ఇవ్వడానికి తెలంగాణ సీడ్ కార్పొరేషన్ చైర్మన్ సుంకేటా అన్వేష్ రెడ్డి గారిని పంపించిందని పంట నష్ట పోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని, రైతులకు నష్ట పరిహారం అందించడానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా తన వంతు కృషి చేస్తానని తెలిపారు,గతం లో అధికారం లో ఉన్న ప్రతిపక్ష పార్టీలు ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు స్పందించిన పాపాన లేదని కాబట్టి వారి కల్లి బొల్లి మాటలు నమ్మవద్దని రాష్ట్ర ప్రభుత్వం తరపున రైతులకు నష్ట పరిహారం ఇప్పిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమం లో వారితో పాటు బోథ్ నియోజకవర్గం ఇంచార్జి ఆడే గజేందర్ , జిల్లా గ్రంథాలయం చైర్మన్ మల్లె పూల నర్సయ్య ,బోథ్ ఆత్మ కమిటీ చైర్మన్ రాజు యాదవ్ ,బోథ్ మాజీ మార్కెట్ చైర్మన్ మల్లెపూల సత్య నారాయణ అధికార ప్రతినిధి పసుల చంటి , కాంగ్రెస్ సర్పంచ్ లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యాధిగ్రస్తుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలిస్తున్న పి.హెచ్.సి సిబ్బంది

**ఆదిలాబాద్ జిల్లా, బోథ్ మే 04(డి డి 9 వార్త ):-**

నేరడిగొండ మండల పరిధిలోని బవాని తండాలో డయేరియా (విరేచనాలు) బారిన పడిన బాధితులకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా ఆరోగ్య శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించారు. సోమవారం నేరడిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వడూర్ సబ్ సెంటర్ పరిధిలో గల బవాని తండాను ఆరోగ్య శాఖ అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా డయేరియాతో బాధపడుతున్న బాసి జుగీబాయి (60)అనే వృద్ధురాలిని కలిసి, ఆమె ఆరోగ్య పరిస్థితిని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమెకు అవసరమైన మందులను అందజేసి, ఫాలోఅప్ చికిత్స నిర్వహించారు. ఈ పర్యటనలో హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ( హెచ్ ఈ ఓ) పవార్ రవీందర్,హెల్త్ సూపర్వైజర్ సంతోష్ మాట్లాడుతూ.. వేసవి కాలంలో అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా నీటిని కాచి వడపోసి తాగాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని తండా వాసులకు అవగాహన కల్పించారు. ఏవైనా ఆరోగ్య సమస్యలు తలెత్తితే వెంటనే దగ్గరలోని ఆరోగ్య కేంద్రానికి సమాచారం అందించాలని కోరారు.



ఈ కార్యక్రమంలో స్థానిక ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# రిషబ్ పంత్ ఆట ముగిసిందా..? లక్నో కెప్టెన్ ఫామ్‌పై బౌలింగ్ కోచ్ సంచలన వ్యాఖ్యలు..

**డిడి9 వార్త :**

లక్నో సూపర్ జెయింట్స్ కెప్టెన్ రిషబ్ పంత్ ఫామ్‌పై వస్తున్న విమర్శలకు ఆ జట్టు బౌలింగ్ కోచ్ భరత్ అరుణ్ గట్టి సమాధానమిచ్చారు. ఐపీఎల్ మెగా వేలంలో రూ. 27 కోట్ల భారీ ధర పంత్ ప్రదర్శనపై ఒత్తిడి పెంచుతోందన్న వాదనను ఆయన తోసిపుచ్చారు. పంత్ కేవలం ఒకే ఒక్క ఇన్నింగ్స్ దూరంలో ఉన్నాడని, అది సాధిస్తే మళ్ళీ మునుపటి జోరు అందుకుంటాడని ధీమా వ్యక్తం చేశారు.

**పంత్ ఫామ్‌పై భరత్ అరుణ్ స్పందన..**

గత సీజన్‌లో 14 మ్యాచ్‌ల్లో 269 పరుగులు, ప్రస్తుత సీజన్‌లో 8 మ్యాచ్‌ల్లో 189 పరుగులతో పంత్ కాస్త నెమ్మదించిన మాట వాస్తవమే. అయితే.. భరత్ అరుణ్ మాత్రం.. "ధరకి, ఆటగాడి ఫామ్‌కి సంబంధం లేదు. పంత్ ఇప్పటికే ఒక మ్యాచ్‌లో జట్టును గెలిపించాడు. అతను ఫామ్ అందుకోవడానికి ఒక్క మంచి ఇన్నింగ్స్ చాలు" అని పేర్కొన్నారు. ప్రస్తుతం పాయింట్ల పట్టికలో అడుగున ఉన్న లక్నో జట్టుకు ఇకపై జరిగే ప్రతి మ్యాచ్ 'నాకౌట్' వంటిదేనని ఆయన స్పష్టం చేశారు.

**బౌలర్ల ఫిట్‌నెస్‌పై అప్‌డేట్స్..**

మొహ్సిన్ ఖాన్ ఎడమచేతి వాటం పేసర్ ఫిట్‌నెస్ కోసం కోచింగ్ స్టాఫ్ గత మూడు నెలలుగా ప్రత్యేకంగా శ్రమించిందని, దాని ఫలితమే అతని ప్రస్తుత రాణింపు అని అరుణ్ తెలిపారు. యువ సంచలనం మయాంక్ యాదవ్ ప్రస్తుతం పూర్తి ఫిట్‌గా ఉన్నాడని, వేగంగా బౌలింగ్ చేస్తున్నాడని వెల్లడించారు. అయితే తుది జట్టులోకి తీసుకోవడంపై మేనేజ్‌మెంట్ నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. మహమ్మద్ షమీ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడని, అతను జట్టులో ఎందుకు లేడని అందరూ చర్చించుకుంటున్నారని అరుణ్ ప్రశంసించారు.

మరోవైపు.. ముంబై ఇండియన్స్ మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ వాంఖడే స్టేడియంలో నెట్స్ ప్రాక్టీస్ చేస్తూ కనిపించారు. జట్టుకు విశ్రాంతి ఉన్నప్పటికీ, రోహిత్ తన ఫిట్‌నెస్‌పై దృష్టి సారించడం విశేషం. పంత్ ఫామ్ అందుకొని లక్నోను ప్లేఆఫ్స్ రేసులోకి తెస్తాడో లేదో వేచి చూడాలి.




## తొమ్మిదేళ్ల నిరీక్షణకు తెర.. కెప్టెన్‌గా తొలి పీఎస్ఎల్ ట్రోఫీ అందుకున్న బాబర్ ఆజం

**డిడి9 వార్త:**

పాకిస్థాన్ సూపర్ లీగ్ (PSL) ఫైనల్‌లో పెషావర్ జల్మీ అద్భుత విజయం సాధించింది. దాదాపు తొమ్మిదేళ్ల నిరీక్షణ తర్వాత టైటిల్‌ను ముద్దాడింది. ఆదివారం లాహోర్‌లోని గడ్డాఫీ స్టేడియంలో జరిగిన తుది పోరులో హైదరాబాద్ కింగ్స్‌మెన్‌ను ఐదు వికెట్ల తేడాతో ఓడించి బాబర్ ఆజం సేన ఛాంపియన్‌గా నిలిచింది. కెప్టెన్‌గా బాబర్‌కు ఇది తొలి పీఎస్ఎల్ ట్రోఫీ. ఈ మ్యాచ్ అనంతరం మొహ్సిన్ నఖ్వీ చేతుల మీదుగా ట్రోఫీ అందుకుంటున్నప్పుడు బాబర్ ముఖంలో అమితమైన ఆనందం కనిపించింది. ఈ విజయంలో ఆరోన్ హార్డీ అసలైన హీరోగా నిలిచాడు. తొలుత బౌలింగ్‌లో 27 పరుగులిచ్చి 4 వికెట్లు తీసి హైదరాబాద్ కింగ్స్‌మెన్ నడ్డి విరిచాడు. దీంతో హైదరాబాద్ జట్టు 18 ఓవర్లలో కేవలం 129 పరుగులకే కుప్పకూలింది. సయీమ్ అయూబ్ (54) ఒంటరి పోరాటం చేసినా, మిగిలిన బ్యాటర్లు విఫలమవ్వడం ఆ జట్టును దెబ్బతీసింది. అయితే, స్వల్ప లక్ష్య ఛేదనలో పెషావర్ ఆరంభంలోనే తడబడింది. కెప్టెన్ బాబర్ ఆజం 'గోల్డెన్ డక్' (తొలి బంతికే అవుట్)గా వెనుదిరగగా.. మొహమ్మద్ హారిస్, కుసాల్ మెండిస్, మైకేల్ బ్రేస్‌వెల్ సైతం స్వల్ప స్కోర్లకే అవుట్ అయ్యారు. ఒక దశలో పెషావర్ 40 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఆ క్లిష్ట సమయంలో హార్డీ మళ్ళీ బ్యాట్‌తో జట్టును ఆదుకున్నాడు. 39 బంతుల్లో అజేయంగా 56 పరుగులు చేసి, అబ్దుల్ సమద్ (48)తో కలిసి 85 పరుగుల విలువైన భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. వీరిద్దరి మెరుపు ఇన్నింగ్స్‌తో పెషావర్ జల్మీ కేవలం 15.2 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది. ఈ సీజన్ మొత్తం కేవలం ఒకే ఒక్క మ్యాచ్‌లో ఓడిపోయిన పెషావర్, అత్యంత ఆధిపత్యం ప్రదర్శించిన జట్టుగా నిలిచింది. బాబర్ ఆజం ఈ సీజన్‌లో 588 పరుగులు చేసి ఫఖర్ జమాన్ రికార్డును సమం చేయడంతో పాటు 'ఆరెంజ్ క్యాప్'ను కూడా దక్కించుకున్నాడు.




## ఐపీఎల్ ఆటగాళ్ల 'గర్ల్‌ఫ్రెండ్ కల్చర్'పై బీసీసీఐ సీరియస్.. హార్దిక్, యశస్వి, ఇషాన్, అర్ష్‌దీప్‌లకు బిగ్ షాక్!

**డిడి9 వార్త:**



ఐపీఎల్ 2026 సీజన్ ఆసక్తికరంగా సాగుతున్న వేళ, భారత క్రికెట్ నియంత్రణ మండలి (BCCI) ఓ కీలక అంశంపై సీరియస్ అయినట్లు తెలుస్తోంది. గత కొంతకాలంగా లీగ్‌లో కనిపిస్తున్న "గర్ల్‌ఫ్రెండ్ కల్చర్" పట్ల బోర్డు తీవ్ర అసహనంతో ఉందట. హార్దిక్ పాండ్యా, యశస్వి జైస్వాల్, ఇషాన్ కిషన్, అర్ష్‌దీప్ సింగ్ వంటి స్టార్ ఆటగాళ్లు తమ గర్ల్‌ఫ్రెండ్స్‌తో కలిసి బహిరంగంగా కనిపిస్తుండటం, టీమ్ బస్సుల్లో వారితో కలిసి ప్రయాణించడం, హోటళ్లలో బస చేయడం వంటి అంశాలు ఇప్పుడు చర్చనీయాంశమయ్యాయి. ఈ ధోరణి ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని భావిస్తున్న బీసీసీఐ, దీనిని అడ్డుకోవడానికి కొత్త నిబంధనలు రూపొందించే పనిలో పడింది. ముఖ్యంగా, ఆటగాళ్లతో ఉండే ఈ భాగస్వాములలో చాలామంది సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు కావడం బోర్డు ఆందోళనకు ప్రధాన కారణం. గతంలో వీరిలో కొందరు బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేసిన సందర్భాలు ఉన్నాయని, వీరి వల్ల జట్టుకు సంబంధించిన అత్యంత రహస్య సమాచారం బయటకు పొక్కే ప్రమాదం ఉందని బీసీసీఐ భయపడుతోందట.

ఈ కల్చర్ గేమ్ సమగ్రతను దెబ్బతీస్తుందని బోర్డు భావిస్తోంది. అంతేకాకుండా, గతంలో కొంతమంది ఆటగాళ్లకు, వారి మహిళా స్నేహితులకు మధ్య వివాదాలు తలెత్తి పోలీసు ఫిర్యాదుల వరకు వెళ్లడం లీగ్ ప్రతిష్టను, బోర్డు గౌరవాన్ని మసకబార్చింది. ఈ పరిణామాల నేపథ్యంలో నిబంధనలను కఠినతరం చేయడం తప్పనిసరని బోర్డు నిర్ణయించుకుంది. ఓ ఉన్నత స్థాయి బీసీసీఐ అధికారి ఈ విషయంపై స్పందిస్తూ, ఆటగాళ్ల గర్ల్‌ఫ్రెండ్స్ కోసం టీమ్ బస్సులను ఆపుతున్నారని.. ప్లేయర్స్‌తో పాటే హోటళ్లలో బస చేయడం సరికాదని మండిపడ్డారు. అసలు "అధికారిక గర్ల్‌ఫ్రెండ్" అనే నిబంధన బీసీసీఐ పాలసీలో ఎక్కడా లేదని, కేవలం భార్యలు, కుటుంబ సభ్యులకు మాత్రమే నిర్ణీత మార్గదర్శకాల ప్రకారం అనుమతి ఉంటుందని స్పష్టం చేశారు. యాంటీ కరప్షన్ యూనిట్ (ACU) అధికారులు సైతం కొందరు మహిళలను "అఫీషియల్ పార్ట్‌నర్స్" అని చెప్పగానే ఆటగాళ్లతో ఉండేందుకు ఎలా అనుమతించారనే కోణంలో విచారణ చేపట్టనున్నారని తెలిపారు. ఇక, త్వరలో జరగబోయే సమావేశంలో దీనిపై తుది నిర్ణయం తీసుకోనున్నారు. ఐపీఎల్ ఫ్రాంచైజీలు ప్రైవేట్ యాజమాన్యంలో ఉన్నప్పటికీ, ఈ నిబంధనను కేంద్ర నిబంధనగా మార్చి అన్ని జట్లకు వర్తింపజేయాలని బీసీసీఐ యోచిస్తోందట. కేవలం ఐపీఎల్‌లోనే కాకుండా, భారత జట్టు విదేశీ పర్యటనలకు వెళ్ళినప్పుడు సైతం ఈ రూల్స్ వర్తిస్తాయని.. ప్రయాణ, బస ప్రోటోకాల్స్‌కు సంబంధించి ఏసీయూ అధికారులకు సైతం స్పష్టమైన ఆదేశాలు జారీ చేయనున్నారట.

# ద్వితియార్థంలో దూసుకుపోతున్న కేకేఆర్.. ఈ ఒక్క సూత్రమే వారి జోరుకు కారణమా..?

**డిడి9 వార్త**

ఐపీఎల్ 2026లో కోల్‌కతా నైట్ రైడర్స్ (KKR) వరుస విజయాలతో దూసుకుపోతోంది. ఆదివారం జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై 7 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించిన అనంతరం కేకేఆర్ కెప్టెన్ అజింక్యా రహానే తన బౌలింగ్ విభాగంపై ప్రశంసల జల్లు కురిపించారు. ముఖ్యంగా స్పిన్నర్లు వరుణ్ చక్రవర్తి, సునీల్ నరైన్ ప్రదర్శన జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిందని ఆయన కొనియాడారు.

**బౌలర్ల నిలకడపై రహానే ప్రశంసలు..**

సన్‌రైజర్స్ హైదరాబాద్ ఒక దశలో 190200 పరుగులు చేసేలా కనిపించినా, కేకేఆర్ బౌలర్లు అద్భుతంగా పుంజుకుని వారిని 165 పరుగులకే కట్టడి చేశారు. వరుణ్ చక్రవర్తి (3/36), సునీల్ నరైన్ (2/31) కీలక వికెట్లు తీసి హైదరాబాద్‌ను దెబ్బతీశారు. ఈ విజయంపై రహానే స్పందిస్తూ.. "గత 56 మ్యాచ్‌లుగా మా బౌలింగ్ యూనిట్ చాలా నిలకడగా రాణిస్తోంది. బౌలింగ్ కోచ్‌లు బ్రావో, టిమ్ సౌథీల కృషి ఇందులో ఎంతో ఉంది" అని పేర్కొన్నారు. తొలి 5 మ్యాచ్‌ల్లో ఓడిపోయినా జట్టులో వాతావరణం ప్రశాంతంగా ఉండటం ప్లస్ పాయింట్ అని ఆయన చెప్పారు. బౌలర్లు అద్భుతంగా రాణిస్తుండటమే మా విజయాలకు కారణం అని పేర్కొన్నాడు.

**బ్యాటింగ్‌లో రాణించిన రఘువంశీ, రహానే**

166 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన కేకేఆర్, మరో 10 బంతులు మిగిలి ఉండగానే విజయాన్ని అందుకుంది. అంగ్క్రిష్ రఘువంశీ, రహానే (43) కలిసి రెండో వికెట్‌కు 84 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచిన వరుణ్ చక్రవర్తిపై రహానే ప్రత్యేక ప్రశంసలు కురిపించారు. కష్టమైన ఓవర్లలో కూడా అతను అద్భుతంగా బౌలింగ్ చేస్తున్నాడని అభినందించారు. 9 మ్యాచ్‌లు ఆడిన కేకేఆర్ మరో 5 మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. ఇదే జోరును కొనసాగించి.. మిగిలిన వాటిలో కూడా గెలిస్తే మొత్తం 17 పాయింట్లు వస్తాయి. దీంతో ప్లే ఆఫ్స్ కు చేరే అవకాశాలు మిగిలిన జట్ల పాయింట్స్, రన్ రేట్ పై ఆధారపడి ఉంటుందని క్రీడా వర్గాలు పేర్కొంటున్నాయి.




**అలసత్వమే దెబ్బతీసింది: పాట్ కమిన్స్**

తమ ఓటమిపై ఎస్ఆర్‌హెచ్ కెప్టెన్ పాట్ కమిన్స్ అసహనం వ్యక్తం చేశారు. ఆరంభం బాగున్నా, పిచ్ పరిస్థితులకు అనుగుణంగా బ్యాటర్లు ఆడలేకపోయారని ఆయన అభిప్రాయపడ్డారు. "మేము 180200 స్కోరు చేయాలని భావించాం, కానీ మధ్యలో తడబడ్డాం. నా ఓవర్‌లో 27 పరుగులు ఇవ్వడం కూడా మ్యాచ్‌పై ప్రభావం చూపింది" అని కమిన్స్ ఒప్పుకున్నారు.



## వైద్య సేవల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

- **జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.రాజశ్రీ**

**నిజామాబాద్ జిల్లా, మే 04 (డీడీ9 వార్త) :**

జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో ప్రతి అధికారి, సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.రాజశ్రీ హెచ్చరించారు. సోమవారం తన ఛాంబర్‌లో జిల్లా ఉప వైద్యాధికారులు, ప్రోగ్రాం అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. ఆరోగ్య ఉప కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల స్థాయిలో రికార్డులు, రిజిస్టర్లను పక్కాగా నిర్వహించాలని, క్షేత్రస్థాయి సిబ్బంది సమయపాలన పాటించేలా పర్యవేక్షణ అధికారులు నిరంతరం తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ ప్రక్రియపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచిస్తూ.. ముఖ్యంగా మాలపల్లి, సాలూర, పెగడపల్లి, రాకాసిపేట్ వంటి ప్రాంతాల్లో అర్హులైన బాలికల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి టీకాలు వేయించాలని స్పష్టం చేశారు. అలాగే జిల్లాలో కొత్తగా నమోదైన 13 మీజిల్స్ రూబెల్లా కేసుల నేపథ్యంలో, ఆయా ప్రాంతాల్లో తక్షణమే సర్వే నిర్వహించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను పురమాయించారు. కిశోర బాలికల కోసం జూన్ 10 వరకు నిర్వహించే వేసవి శిబిరాల్లో 'స్నేహ' స్వయం సహాయక బృందాల సహకారంతో ఆరోగ్య అవగాహన, చికిత్స కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

జీవనశైలి వ్యాధుల పరీక్షలకు సంబంధించి ఉప కేంద్రాల వారీగా జాబితాను సిద్ధం చేయాలని, కుటుంబ నియంత్రణ లక్ష్యాలను ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలని డీఎంహెచ్‌వో సూచించారు. క్షేత్రస్థాయిలో అందుతున్న వైద్య సేవలు, నివేదికలను నిశితంగా పరిశీలించాలని, ఎక్కడైనా లోటుపాట్లు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా పని చేస్తూ, నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో చేరుకోవాలని ఆమె స్పష్టం చేశారు.

## బోధన్ డివిజన్ టాపర్ పోతంగల్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థి వేదశ్రీ

- **ప్రభుత్వ పాఠశాలలు పేదల పాలిట సరస్వతి నిలయాలు.. డాక్టర్ ఎం ఏ హకీమ్**

**నిజామాబాద్ కోటగిరి/ పోతంగల్ మే 4 ( డిడి9 వార్త)**

నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివి 567 మార్కులతో బోధన్ డివిజన్ స్థాయి ప్రభుత్వ పాఠశాలలో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థిని వేదశ్రీ ని పేదల పెన్నిధి, సామాజిక సేవకులు డాక్టర్ ఎం ఏ హకీమ్ మండల విద్యా అధికారి శంకర్ ఆధ్వర్యంలో వేదశ్రీకి స్వీట్లు,శాలువా,పూలమాలలతో సత్కరించి విలువైన మెమొంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో సమాజ సేవకులు డాక్టర్ ఎంఏ హకీం మాట్లాడుతూ ముందుగా అమ్మాయి చదువును గుర్తించి ప్రోత్సహించిన పాఠశాల ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి విద్యార్థి తనదైన శైలిలో ఉన్నత స్థానంలో ఉండాలని ఆలోచించుకొని ఒక దిశ నిర్దేశాన్ని ఏర్పాటు చేసుకొని చదువుకుంటే వారు అనుకున్న స్థాయికి చేరుకుంటారని ఇప్పటినుండి విద్యార్థినీ విద్యార్థులు భవిష్యత్తులో ఒక మంచి మార్గాన్ని ఎంచుకోవాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం మండలంలోని ఆరు ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మొదటి, ద్వితీయ,తృతీయ స్థానాల విద్యార్థులందరికీ, ఒక ప్రైవేట్ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు ఆయన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శంకర్, హంగర్ గా ఫారం మాజీ సర్పంచ్ ఏజాజ్ ఖాన్, జల్లా పల్లి ఫారం మాజీ సర్పంచ్ అమీనాభిషేరు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, గ్రామ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.




## నేస్తమా మర్చిపోలేము నీ జ్ఞాపకాలు...

- **ఆర్థిక సహాయం అందజేస్తున్న.... బాధితుని మిత్రబృందం...**

**నిజామాబాద్ కోటగిరి/ పోతంగల్ మే 04 (డిడి9 వార్త):**



నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలం లోని జిల్లా పరిషత్ ఉన్న పాఠశాలలో 1991 వ సంవత్సరంలో పదవ తరగతి వరకు చదివిన మిత్రులు తమతో పాటు తమ పక్కనే కూర్చుని చదువుకొని అందరితో చనువుగా ఉంటూ పేదరికంలో ఉన్న కోటగిరికి చెందిన రుద్ర హనుమాండ్లు అనారోగ్య పరిస్థితుల రీత్యా మమ్మల్ని వదిలి తిరిగిరాని లోకాలకు వెళ్ళిపోవడంతో కోటగిరి మాజీ సర్పంచ్ పత్తి లక్ష్మణ్ మాట్లాడుతూ తమతో పాటు చదివిన తన మిత్రుని కోసం అవసరమైతే చందాలు వేసుకొని బతికించుకుందామని తన తోటి మిత్రులతో మాట్లాడిన అనంతరం డాక్టర్లను సంప్రదించగా కోలుకోలేని పరిస్థితిలో ఉన్నాడని సమాధానం రావడంతో, చేసేదేమీ లేక అందరూ కలిసి ఆ కుటుంబానికి అండగా ఉంటామని ముందస్తుగా అంతక్రియలు ఏర్పాటుకు విధిగా డబ్బులు అందించి, ఆ కుటుంబానికి ఎప్పటికీ అండగా ఉంటామని, అందరూ కలిసి 50 వేల రూపాయలను మృతుని కుమారుడు, కుమార్తెలకు అందజేశారు. ఎక్కడో పుట్టి ఎక్కడో చదివి పదవ తరగతి వరకు కలిసి ఉన్న ఈ బంధం ఒక తీయని అనుభూతిగా మిగిలిపోయిందని నీవు లేవని, ఇక కానరావని మిత్రులందరు శోక తప్త హృదయాలతో పరితపించి పోయారు. ఏది ఏమైనా ఇలాంటి మిత్రులు ఉండడం సమాజానికి ఒక మంచి సందేశాన్ని ఇస్తుంది.

# కొత్త బంధాలను వెతుక్కోవడంలో తప్పులేదు

మిల్క్ బ్యూటీ తమన్నా తన పర్సనల్ లైఫ్, ప్రేమ వ్యవహారాలపై చేసిన కామెంట్స్ ప్రజెంట్ నెట్టింట హాట్ టాపిక్‌గా మారాయి. సాధారణంగా ఒకసారి ప్రేమలో విఫలం అయినా అటు వైపు మళ్లీ వెళ్లాలి అనుకోవడం లేదు అని అంటుంటారు. కానీ తమన్నా ఆలోచనలు దానికి భిన్నంగా ఉన్నాయి. విజయ్ వర్మతో ప్రేమ, బ్రేకప్ అనంతరం మళ్లీ కెరీర్‌పై ఫోసక్ పెట్టి వరుస సినిమాలు చేస్తుంది. ఇందులో భాగంగానే రీసెంట్‌గా ఓ ఇంటర్వ్యూలో పాల్గొని.. ప్రేమ ఒక్కరితోనే ఆగిపోవాల్సిన అవసరం లేదంటూ షాకింగ్ కామెంట్స్ చేసింది. 'జీవితంలో ఎన్నిసార్లు అయినా ప్రేమలో పడే అవకాశం ఉంటుంది. అది కేవలం ఒక్క వ్యక్తికే పరిమితం కావాల్సిన అవసరం లేదు. మనసుకు నచ్చిన వ్యక్తి దొరికే వరకు కొత్త బంధాలను వెతుక్కోవడంలో తప్పు లేదు. ఎందుకంటే బంధాలు అనేవి మనల్ని ఒకచోట కట్టిపడేసేవిగా లేదా మన స్వేచ్ఛను హరించేవిగా ఉండకూడదు. భాగస్వామితో ఉండే బంధం మన ఎదుగుదలకు తోడ్పడేలా, ఒకరినొకరు ప్రోత్సహించుకునేలా ఉండాలి. అలాంటి ఆరోగ్యకరమైన బంధం దొరికే అన్వేషణ కొనసాగిస్తూనే ఉంటా' అంటూ తమన్నా చెప్పడం విశేషం.



# ‘జై హనుమాన్’లో అక్షయ్ ఖన్నా?

ధురంధర్ సినిమాతో జనాల్లోకి చొచ్చుకుపోయిన అక్షయ్ ఖన్నాకు సౌత్ ఇండియాలో విపరీతమైన అవకాశాలు వస్తున్నాయి. ఇప్పటికే అతనికి తెలుగులో చాలా సినిమాలలో అవకాశాలు రాగా.. లేటెస్ట్ గా మరో బంపర్ ఆఫర్ తగిలినట్లు టాక్ నడుస్తోంది. ప్రశాంత్ వర్మ రూపొందిస్తున్న జై హనుమాన్ సినిమాలో అక్షయ్ ఖన్నా నటించనున్నట్లు సమాచారం. ఈ మేరకు చిత్ర బృందంతో సంప్రదింపులు కూడా పూర్తయ్యాయట.
త్వరలో అతడి పాత్ర ఏది అనేది ? మేకర్స్ ప్రకటించనున్నారని టాలీవుడ్ సర్కిల్స్ లో ఓ వార్త వైరల్ అవుతోంది. ఇప్పటికే ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ మహాకాళిలో శుక్రాచార్యుడి పాత్రను అక్షయ్ ఖన్నా పోషిస్తున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. ఇక ఇప్పుడు జై హనుమాన్ సినిమాలో కూడా ఓ స్పెషల్ రోల్ ఇవ్వనున్నారట. ఇది ఇలా ఉండగా జై హనుమాన్ సినిమాలో కన్నడ స్టార్ రిషబ్ శెట్టి లీడ్ రోల్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే ఈ సినిమా నుంచి వచ్చిన అప్డేట్స్, జనాలను ఆకట్టుకుంటున్నాయి. సినిమాపై అంచనాలను కూడా పెంచాయి.





# మద్యంపై జాన్వీ వ్యాఖ్యలు.. తప్పుగా అర్థం చేసుకున్నారంటూ టీమ్ పోస్ట్

నటి జాన్వీ కపూర్ తన తాజా ఇంటర్వ్యూలో మద్యం అలవాటు గురించి చేసిన వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని ఆమె ఖండించారు. మద్యానికి సంబంధించి తాను చేసిన వ్యాఖ్యలను కొన్ని మీడియా సంస్థలు తప్పుగా చిత్రీకరించడంపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.
ఇటీవల ఒక పాడ్‌కాస్ట్‌లో ఆమె మాట్లాడుతూ.. తన జీవితంలో ఎదురైన ఒక బాధాకరమైన సంఘటన తర్వాత మద్యం అలవాటు అయిందని దానినుంచి బయటకు రావడానికి చాలా కష్టపడ్డానని పేర్కొన్నారు. అయితే, దీనిపై వస్తున్న కథనాలు తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని ఆమె టీమ్ పేర్కొంది. మద్యం వ్యసనంపై అవగాహన కల్పించే 'ఆఫ్ ది రాక్స్' 'అమహా' సంస్థలు నిర్వహించిన పాడకాస్ట్‌లో జాన్వీ మాట్లాడారు. ఆ మాటలను తప్పుగా వక్రీకరించారని సదరు సంస్థలు నోట్ విడుదల చేశాయి.
''జాన్వీకపూర్, ఈ కార్యక్రమానికి సంబంధించిన కంటెంట్‌ను కొన్ని మీడియా సంస్థలు తప్పుగా ప్రచారం చేయడం మా దృష్టికి వచ్చింది. ఇది చాలా ఆందోళన కలిగించే విషయం. జాన్వీకపూర్ ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా భాగమయ్యారు. ఆమె పంచుకున్న వ్యక్తిగత అనుభవాల వెనక ఉన్న అసలు ఉద్దేశాన్ని, సందర్భాన్ని పక్కదోవ పట్టించేలా ప్రచారం చేయడం సరికాదు'' అని పేర్కొన్నాయి. ఈ నోట్‌ను జాన్వీకపూర్ తన సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ.. వాస్తవాలను తెలుసుకోకుండా వార్తలను వైరల్ చేయవద్దని కోరారు.



# వాయిదా కన్ఫర్మ్! విచారం వ్యక్తం చేస్తున్నా సమంత ఫ్యాన్స్

స్టార్ హీరోయిన్ సమంత ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ చిత్రం 'మా ఇంటి బంగారం'. తన సొంత బ్యానర్‌పై నిర్మిస్తున్న ఈ ప్రతిష్టాత్మక మూవీకి నందిని రెడ్డి దర్శకత్వం వహిస్తుంది. ఓ బేబి హిట్ తర్వాత వీరిద్దరి కలయికలో వస్తున్న ఈ చిత్రంపై ఫ్యాన్స్‌తో పాటు ప్రేక్షకుల్లో పాజిటివ్ అభిప్రాయాలు ఏర్పడ్డాయి. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రాన్ని మే 15న విడుదల చేస్తామని చిత్ర బృందం గతంలో ప్రకటించిన విషయం తెలిసిందే.. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమా విడుదల తేదీ మారినట్లు ఫిలిమ్ సర్కిల్‌గా గుసగుసలు వినిపిస్తున్నాయి. మే 15న వేరే చిత్రం రిలీజ్‌కు ఉండగా.. ఈ చిత్రాన్ని పోస్ట్ పోన్ చేశారట. అంతే కాకుండా.. రిలీజ్ సమయం దగ్గరలోనే ఉండగా.. ఎలాంటి ప్రమోషన్స్, హడావిడి లేకపోవడంతో ఈ మూవీ మాక్సిమమ్ వాయిదా పడిందని విశ్లేషకులు భావిస్తున్నారు. మిరి కొత్త రిలీజ్ డేట్ ఎప్పుడు అనేది త్వరలోనే ప్రకటించే అవకాశం ఉన్నట్లు సమాచారం. దీంతో సమంత ఫ్యాన్స్ నిరుత్సాహం వ్యక్తం చేస్తున్నారు.



# ‘పుష్ప’ నటుడు ప్రధాన పాత్రలో సినిమా.. టైటిల్ పోస్టర్‌తో సినిమాపై మరింత హైప్

'పుష్ప' సినిమాతో టాలీవుడ్‌లో ఫుల్ క్రేజ్ తెచ్చుకున్న నటుడు కేశవ్ ప్రధాన పాత్రలో ఓ మూవీలో నటిస్తున్న విషయం తెలిసిందే. హర్ష డైస్ డైస్ ఈ చిత్రానికి రచన అండ్ దర్శకత్వం వహిస్తున్నాడు. డైస్ ఆర్ట్ ఫిల్మ్స్ సమర్పిస్తుండగా.. హరీష్ నిర్మిస్తున్నారు. ఏప్రిల్ 2023లోనే ఈ సినిమాకు సంబంధించిన అనౌన్స్‌మెంట్‌తో పాటు పోస్టర్ రిలీజ్ చెయ్యగా.. అప్పటి నుంచి ఇప్పటి వరకు మరో అప్డేట్ రాలేదు. ఈ క్రమంలోనే తాజాగా ఈ సినిమా టైటిల్ ఫిక్స్ చేశారు మేకర్స్. పుష్ప తర్వాత ఫుల్ రోల్‌లో నటుడు కేశవ్ నటిస్తున్న ఈ వైవిధ్యమైన చిత్రానికి 'మటన' అనే క్యాచీవ్ టైటిల్‌ను ఫిక్స్ చేశారు మేకర్స్. ఈ మేరకు పోస్టర్ రిలీజ్ చేస్తూ.. 'రక్తం.. శక్తి.. ప్రతీకారం.. 'మటన్' అనే ఒక తుఫాను రాబోతోంది.. వేట మొదలైంది... ఈసారి, అది అత్యంత క్రూరమైనదిగా ఉండబోతుంది' అంటూ రిలీజ్ చేసిన పోస్టర్ వైలెంట్‌గా కనిపిస్తూ సినిమాపై ఎక్స్‌పెక్టేషన్స్‌ను పెంచేస్తుంది. కాగా.. ఈ చిత్రానికి సంబంధించిన నటీనటుల వివరాలు, టెక్నికల్ అప్డేట్స్ త్వరలో రానున్నాయి.



# ఓనమ్‌కి మమిత సందడి

'కర' సినిమాతో ఇటీవలే తెరపై సందడి చేసింది మలయాళ భామ మమితా బైజు. తనదైన నటనతో యువతను విశేషంగా ఆకట్టుకుంటోన్న ఈ తార.. ప్రస్తుతం పలు ప్రాజెక్టులతో బిజీగా ఉంది. ఆమె, హీరో నివిన్ పౌలీ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'బెత్లెహం కుటుంబ యూనిట్'. 'ప్రేమలు' ఫేమ్ గిరీష్ ఏడీ దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ సినిమా చిత్రీకరణ పూర్తయినట్లు తెలుపుతూ.. సామాజిక మాధ్యమాల వేదికగా ఓ పోస్ట్ పెట్టింది మమిత. ''విజయవంతంగా చిత్రీకరణ ముగిసింది. నటీనటులకు, సాంకేతిక బృందానికి, తెరవెనుక ఉన్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. ఈ ఏడాది ఓనమ్ పండగ సందర్భంగా ఈ ప్రేమకథ థియేటర్లలోకి రాబోతుంద''ని ఆ పోస్ట్‌లో పేర్కొంది. రొమాంటిక్ డ్రామాగా తీర్చిదిద్దుతున్న ఈ చిత్రంలో సంగీత్ ప్రతాప్, సురేశ్ కృష్ణ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. భావనా స్టూడియోస్ నిర్మిస్తుంది.



# ఆ నరకం చూడలేక చంపేయమన్నాను..

ఈమె ప్రముఖ క్యారెక్టర్ ఆర్టిస్ట్ సురేఖ వాణి కుమార్తెగా అందరికీ సుపరిచితురాలు. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ తన గ్లామరస్ ఫోటోలు, వీడియోలతో తక్కువ కాలంలోనే మంచి ఫాలోయింగ్‌ను సంపాదించుకుంది.సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్‌గా కెరీర్ ప్రారంభించిన ఈమె, ఇప్పుడు సినిమాల్లో తన అదృష్టాన్ని పరీక్షించుకుంటోంది. అయితే తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గోన్న సుప్రిత.. తాను ఎదుర్కొన్న తీవ్ర అనారోగ్య సమస్యల గురించి ఆవేదన వ్యక్తం చేసింది.
సుప్రిత మాట్లాడుతూ.. 'సోషల్ మీడియాలో వచ్చిన బాడీ షేమింగ్ కామెంట్స్ వల్ల మానసిక ఒత్తిడికి లోనై, బరువు తగ్గాలనే ఆరాటంలో నా ఆహారపు అలవాట్లను పూర్తిగా మార్చుకున్న. రోజుకు 15 గంటల పాటు ఏమీ తినకుండా ఉండి, తిన్న ఒక్క పూట కూడా బిర్యానీ వంటి హెవీ ఫుడ్ తీసుకోవడంతో ఆరోగ్యం పూర్తిగా దెబ్బతిన్నదని వెల్లడించింది. ఈ క్రమంలో తీవ్ర అనారోగ్యానికి గురై 15 రోజుల పాటు ఆస్పత్రిలో చేరాల్సి వచ్చింది. రోజుకు 15 సార్లు వాంతులు అవుతూ నీళ్లు తాగినా పడక నరకం అనుభవించా. ఒక దశలో ఆ బాధ భరించలేక నను చంపేయమని కోరుకున్నా' అని ఆమె షాకింగ్ విషయాన్ని బయటపెట్టింది.
ప్రస్తుతం కోలుకున్న సుప్రిత తన సినీ కెరీర్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. తాను కేవలం హీరోయిన్ పాత్రలకే పరిమితం కాకుండా, మంచి స్క్రిప్ట్ దొరికితే క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా నటించడానికి కూడా సిద్ధంగా ఉన్నానని తెలిపింది. ముఖ్యంగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ వంటి పెద్ద హీరోల చిత్రాలలో చెల్లెలి పాత్రలు వచ్చినా వదులుకోనని స్పష్టం చేసింది. అయితే, తనకు ఇష్టమైన విజయ్ దేవరకొండ, అఖిల్ అక్కినేనిల సరసన మాత్రం సిస్టర్ పాత్రలు చేయడం కష్టమని ఆమె సరదాగా వ్యాఖ్యానించింది.



# యాక్టర్ అయితే ఇంటి నుంచి వెళ్లిపొమ్మన్నారు

ప్రముఖ నటుడు రాజశేఖర్ డాక్టర్ అనే సంగతి తెలిసిందే. వైద్యుడైన ఆయన కుటుంబాన్ని కాదనుకుని మరీ సినిమాల్లోకి వచ్చారు. తాజాగా పాల్గొన్న ఓ ఇంటర్వ్యూలో తన ప్రయాణాన్ని గుర్తుచేసుకున్నారు. డాక్టర్ అయితే ఇంట్లో ఉండు.. యాక్టర్ అయితే ఇంటి నుంచి వెళ్లిపో అని తన తండ్రి హెచ్చరించగా.. తాను ఇంటి నుంచి బయటకు వచ్చేశానని తెలిపారు. కెరీర్ ప్రారంభ అనుభవాలను, తన ప్రేమ పెళ్లి సంగతులనూ పంచుకున్నారు.
'మీ ఇద్దరిలో (జీవిత, రాజశేఖర్) ఎవరు ముందుగా ప్రపోజ్ చేశారు?' అనే ప్రశ్నకు.. ఆవిడ ప్రపోజ్ చేసేలా నేను చేశా అని నవ్వులు పూయించారు. నటి శ్రీదేవితో పెళ్లి ప్రపోజల్ వచ్చిందన్న విషయాన్నీ గుర్తుచేసుకున్నారు. తాను గోటీల ఫ్యాక్టరీ రన్ చేస్తున్నట్లు వచ్చిన వార్తలపైనా మరోసారి ఫన్నీగా రియాక్ట్ అయ్యారు. 'జెంటిల్‌మేన్', 'చంటి' సినిమాల్లో నటించే అవకాశం మిస్ అయ్యానన్నారు.
యంగ్ హీరోల సినిమాల్లో రాజశేఖర్ కీలక పాత్రలు పోషిస్తున్న సంగతి తెలిసిందే. మోటోక్రాస్ రేసింగ్ మూవీ 'బైకర్'లో బుల్లెట్ సునీల్ నారాయణ్‌గా అలరించారు. శర్వానంద్ హీరోగా తెరకెక్కిన ఈ సినిమా థియేటర్లలో సందడి చేసి.. ప్రస్తుతం ఓటీటీ 'నెట్‌ఫ్లిక్స్'లో స్ట్రీమింగ్ అవుతోంది.

